## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:332 | ఆదివారం జూలై 05, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## యుద్ధం వేళ
# ఇంధన సంక్షోభాన్ని అధిగమించాం

### ఇంధనంపై ప్రజలను భయపెట్టే యత్నాలు జరిగాయి

- అయితే సమర్థంగా సవాళ్లను అధిగమంచగలిగాం
- రాజస్థాన్‌లో గ్రీన్ రిఫైనరీని ప్రారంభించిన ప్రధాని మోడీ

జయపుర,జులై4:పశ్చిమాసియా సంక్షోభం వేళ దేశంలో ఇంధన సంక్షోభాన్ని విజయవంతం ఎదుర్కొన్నట్లు ప్రధాని మోడీ అన్నారు. ప్రజలను భయపెట్టే ప్రయత్నాలు జరిగాయి. రాజకీయాలు చేశారు. కానీ వారి కుట్రలు ఫలించలేదు. కొన్ని చిన్న చిన్న ఇబ్బందులు తప్ప దేశంలో ఎక్కడా ఇంధన సరఫరా ఆగలేదని అన్నారు. శనివారం రాజస్థాన్‌లోని బాలోత్రా జిల్లా పచ్‌పద్రాలో దేశంలోని తొలి గ్రీన్‌ఫీల్డ్ సమగ్ర రిఫైనరీ–పెట్రోకెమికల్






కాంప్లెక్స్‌ను మోడీ ప్రారంభించారు. సుమారు రూ.1.06 లక్షల కోట్ల విలువైన పెట్రోకెమికల్స్, రైల్వేలు, రహదారులు, మెట్రో, పునరుత్పాదక ఇంధనం, విద్యుత్ ప్రసార ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. దేశ ఇంధన భద్రత, పశ్చిమాసియా యుద్ధం సమయంలో భారత్ ఎదుర్కొన్న సవాళ్లు, వాటిని అధిగమించిన విధానంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పేజి 2లో ▶

# అయోధ్య విరాళాల లెక్కింపు..



### జేబులు ఉన్న దుస్తులు, ఫోన్లపై నిషేధం

అయోధ్య రామ మందిరంలో విరాళాల చోరీ పై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ విరాళాల లెక్కింపు వ్యవస్థలో కఠిన నిబంధనలు అమలు చేయాలని నిర్ణయించింది. విరాళాలు లెక్కించే సమయంలో సిబ్బంది మొబైల్ ఫోన్లు, కెమెరాలు ఉపయోగించడాన్ని నిషేధించింది. పేజి 2లో ▶



## రాష్ట్ర అభివృద్ధి చూడలేకే
# జగన్ కుట్రలు: ఎంపీ కలిశెట్టి

- రాష్ట్ర అభివృద్ధిని ఓర్వలేకే జగన్ కుట్రలు చేస్తున్నారని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఆరోపించారు.
- ఏపీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు.
- కడప స్టీల్‌ప్లాంట్‌ను శంకుస్థాపన చేసినా వైకాపా ప్రభుత్వం పూర్తి చేయలేదని విమర్శించారు.
- విద్య, ఐటీ, నీటిపారుదల, మౌలిక వసతుల రంగాల్లో ఏపీని ప్రధాని మోదీ ప్రశంసించారని తెలిపారు.

2లో

## అభివృద్ధి కార్యాక్రమాల్లో
# వేగం పెంచాలి

- క్యూర్ పరిధిలో అర్బన్ హౌసింగ్ కు అత్యంత ప్రాధాన్యత
- రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలకు ఆధునిక శాశ్వత భవనాలు
- ప్రభుత్వ ప్రాధాన్యతల అమలులో సమన్వయంతో పనిచేయాలి



2లో

# మిడ్జిల్‌లో నాటిన మొక్క ..మహావృక్షమైంది

### పేదలకు సేవచేసే భాగ్యం దక్కడం అదృష్టం

- పాలమూరు నుంచి ఎందరో మహానుభావులు వచ్చారు
- పాలమూరు బిడ్డలు పార పట్టగలరు..పాలన చేయగలరు
- మిడ్జిల్ నన్ను భుజానికెత్తుకుని ఆదరించింది
- మిడ్జిల్ మండల అభివృద్ధి బాధ్యత ఇక భట్టిదే
- బిఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారు
- ఆకుటుంబాలకు వేల ఎకరాల ఫామ్‌హౌజ్‌లు ఎలా వచ్చాయి
- మిడ్జిల్ రాజకీయ కృతజ్ఞతా సభలో సిఎం రేవంత్ రెడ్డి

ఆనాడు మిడ్జిల్ మండల ప్రజలు నాటిన మొక్క ఇవాళ మహా వృక్షమై, ప్రజలకు చేవ చేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తొలిసారిగా 2006 జులై 4న మిడ్జిల్ ప్రజలు ఆశీర్వదించారని గుర్తు చేసుకున్నారు. 20 ఏళ్ల రాజకీయ జీవితం పూర్తయిన సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా మిడ్జిల్‌లో నిర్వహించిన కృతజ్ఞత సభలో సీఎం మాట్లాడారు. తన రాజకీయ ప్రయాణంలో కీలకమైన మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మిడ్జిల్, కల్వకుర్తి ప్రాంతాలకు గతంలోనూ గొప్ప గొప్ప నాయకులు ఉండేవారు. పేజి 2లో ▶



# ఘనంగా ఐఐటీ ఖరగ్‌పూర్ స్నాతకోత్సవం..

### తెలంగాణ విద్యార్థికి బంగారు పతకాలు

ఖరగ్‌పూర్: ఐఐటీ ఖరగ్‌పూర్ 72వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. తెలంగాణకు చెందిన కెమికల్ ఇంజినీరింగ్ విద్యార్థి కంచర్ల ప్రణవ్ రెండు బంగారు, ఒక వెండి పతకం సాధించాడు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర సహాయ మంత్రి ముజుందార్, ఆచార్య నిచోలాస్ బి.డ్రిర్క్స్, విశిష్ట అతిథిగా రాష్ట్ర మంత్రి దిలీప్ ఘోష్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 3936 మంది విద్యార్థులకు పట్టాలు అందజేశారు.



## రాష్ట్రానికి ఆదర్శంగా నలగంపల్లి
# నెట్‌జీరో విధానం

- కుప్పం అంతటా అమలుకు సీఎం ఆదేశం
- నెట్‌జీరో విధానాన్ని అమలు చేస్తోన్న ఇళ్లను సీఎం పరిశీలన



2లో

# రొయ్యల్లో 'వైట్ గట్' వ్యాధి..

### అధికారులను అప్రమత్తం చేసిన అచ్చెన్న



అమరావతి: రొయ్యల్లో 'వైట్ గట్' వ్యాధి లక్షణాలపై మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. మత్స్యశాఖ అధికారులను అప్రమత్తం చేశారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. వ్యాధి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత సంస్థలకు సూచించారు. మరోవైపు ఉండి మండలంలోని మహదేవిపట్నం చెరువును అధికారులు పరిశీలించారు. రైతు చెరువులో రొయ్యలు, ఫీడ్, నీటి నమూనాలను సేకరించారు. వాటిని కైకలూరు, భీమవరం ల్యాబ్‌కు పంపించారు. రైతులకు తాజా ఎస్‌వోపీ ప్రకారం అవగాహన కల్పించాలని అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులు ఆందోళన చెందవద్దని.. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# రంకెలు వేసినంత మాత్రాన..

### అంకెలు మారవు: హరీశ్‌రావు




- బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పు రూ.5.16 లక్షల కోట్లు కాదని హరీశ్‌రావు స్పష్టం.
- ప్రభుత్వం మారే సమయానికి మొత్తం అప్పు రూ.4.14 లక్షల కోట్లు మాత్రమేనని తెలిపారు.
- కాంగ్రెస్ చేసిన రూ.15 వేల కోట్ల అప్పును కూడా బీఆర్ఎస్ ఖాతాలో చూపుతున్నారని ఆరోపించారు.
- కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్ వంటి సంక్షేమ పథకాలు నిధుల కొరత లేకుండా అమలు చేశామని పేర్కొన్నారు.
- కాంగ్రెస్ అనుభవం అభివృద్ధికి కాదు, స్కామ్‌లకేనని హరీశ్‌రావు విమర్శించారు.

2లో

# సంపాదకీయం

## ఫిరాయింపులు : కొత్త బెంగాలీ కథ!

రాజకీయాలలో ఎంత దిగువకు దిగజారితే అథఃపాతాళానికి చేరుకున్నట్టు? ఇది రాజకీయ ప్రశ్న కాదు, సామాజికమే. రాజకీయ నాయకులు అవకాశవాదంతో పార్టీలు ఫిరాయించడానికి ఎప్పటికప్పుడు కొత్త దారులు కనిపెడుతున్నారు... యథేచ్ఛగా ఆ దారిన పరుగులు తీస్తున్నారు. ఈమధ్యే చోటుచేసుకున్న పశ్చిమ బెంగాల్ పరిణామాలు చూస్తే చాలా ఆశ్చర్యం కలుగుతుంది. దశాబ్దన్నర పాటు ఏకచ్ఛత్రాధిపత్యం సాగించిన మమతా బెనర్జీని ప్రజలు ఇంటికి సాగనంపారు. ఇది ప్రజాస్వామ్యంలో సహజ పరిణామం. ఏదో ఒక్క రాజకీయ పక్షాన్నో, ఒకే ఒక్క రాజకీయ నేతనో ప్రజలు శాశ్వతంగా అధికారంలో ఉండనివ్వకపోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తి. కానీ ఒక పార్టీ అండతో గెలిచినవారు, ఒక్క ఉదుటున గీత దాటిపోతే... మరి వారి రాజకీయ విధేయత సంగతి ఏమిటి? రాజకీయ అధికారం, సామాజిక హోదా కల్పించిన మాతృసంస్థతో కలిసి నడవాలా, అక్కర్లేదా? రాజకీయ నడతలో నైతికతకు స్థానం ఉండనక్కరలేదా? ఎన్నికలలో ప్రజలు ఒక పార్టీని ఇంటికి పంపగానే అప్పటివరకూ ఆ పార్టీలో ఉండి రాజకీయాలను నడిపించిన వ్యక్తులు ఒక్కసారిగా, మూకుమ్మడిగా కొత్త దారులు అన్వేషించడాన్ని సామాజిక పరిశోధకులు ఎలా నిర్వచిస్తారు? దీనిని అధినాగరిక లక్షణంగా పునర్నిర్వచించడానికి కొలమానం ఏమైనా ఉన్నదా? ఈ దేశంలో పార్టీ ఫిరాయింపు రాజకీయాలు కొత్తేమీ కాదు, కానీ అందుకు కూడా కొన్ని పద్ధతులను పాటించడం గతంలో చూశాం. ఇప్పుడు మార్గం మారింది.

పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ నాయకత్వంలో అప్రతిహతంగా ఏలుబడి సాగించిన తృణమూల్ కాంగ్రెస్ పార్టీ.. అసెంబ్లీ ఎన్నికలలో ప్రజాగ్రహాన్ని చవిచూసింది. గతంలో ఆ పార్టీ టిక్కెట్టుపై గెలిచి సగర్వంగా పార్లమెంటు మెట్లు ఎక్కిన 20 మంది సభ్యులు రాత్రికి రాత్రి ఎన్సీపీఐ (నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా) అనే పార్టీలోకి వెళ్లిపోయారు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది అసెంబ్లీ ఎన్నికలలో కదా..., కానీ ఇప్పుడు పార్టీ మారిన వారు అసెంబ్లీ సభ్యులు కారు, వారు పార్లమెంటు సభ్యులు. తృణమూల్ నాయకత్వంపై అసంతృప్తి ఉంటే, నాయకత్వంపై తిరుగుబాటు అవసరం అనుకుంటే గతంలో ఎప్పుడో ఈ పని చేసి ఉండవచ్చు. కానీ అలా చేయలేదు. సరే, పశ్చిమ బెంగాల్లో చక్రం తిప్పిన తృణమూల్ కాంగ్రెస్ నుంచి ఎన్సీపీఐలోకి వెళ్లిన వారికి, పాత పార్టీలో కనిపించని ఉత్తేజపూరితమైన సైద్ధాంతిక బలం ఏమైనా కొత్త పార్టీలో కనిపించిందా అంటే అటువంటిదేమీ ఉన్నట్టు లేదు. అసలు ఒకప్పుడు పశ్చిమ బెంగాల్ అంతటి రాష్ట్రాన్ని నడిపించినంతటి పెద్ద పార్టీ నుంచి మరో పార్టీలోకి వీరు వెళ్లారంటే అదింకా ఎంత పెద్ద పార్టీయో కదా అని అనిపిస్తుంది. కానీ ఆరా తీస్తే చాలా ఆశ్చర్యకరమైన సంగతులు తెలుస్తాయి. నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా అనే పార్టీకి పశ్చిమ బెంగాల్‌లో అసలు మూలాలే లేవు. ఆ పార్టీ వెనుక ప్రజలు లేరు, ఆ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి కార్యకర్తలు లేరు.

కలకత్తాలో ఒక చిన్న ఆఫీసు మాత్రమే ఉందట. పోనీ గతంలో ఏమైనా పెద్ద రాజకీయ చరిత్ర ఉందా అంటే అదీ లేదు. ఇప్పుడు 20 మంది పార్లమెంటు సభ్యులను తనలోకి ఇముడ్చుకున్న ఆ బుజ్జి రాజకీయ పక్షానికి పశ్చిమ బెంగాల్ ఎన్నికలలో సైతం ఎన్నడూ పోటీ చేసిన చరిత్ర లేదు. అప్పనంగా 20 మంది ఎంపీల రాక ఓ హఠాత్ పరిణామం. దాంతో అసలు ఎక్కడా ఏ రూపంలోనూ ప్రాతినిధ్యమే లేని ఓ చిన్న రాజకీయ పక్షం ఉన్నట్టుండి ఒక్కసారిగా పార్లమెంటులో ఒక పెద్ద పార్టీగా రాత్రికి రాత్రి అవతరించేసింది. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ మిత్రపక్షాలలో ఇప్పుడు అగ్రతాంబూలం ఈ బుజ్జి పార్టీదే. ఇంతా చేస్తే దీని వయస్సు ముచ్చటగా మూడేళ్లే. గతంలో ఈ పార్టీ తరపున నలుగురు త్రిపుర అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేస్తే.. ఒక్కొక్కరికి వచ్చిన ఓట్లు నాలుగైదు వందలకు మించలేదు. అప్పట్లో ఆ పార్టీ నినాదం మాత్రం చాలా ఆకర్షణీయంగా ఉంది. 'మీ ఓట్లను కాపాడుకోవడానికి పార్టీ ఫిరాయింపుదారులను తిప్పికొట్టండి' అని ప్రజలకు సందేశం ఇచ్చిన నినాదం అది. ఎంత బాగుందీ నినాదం! ఆదర్శప్రాయమైన ఒక నినాదాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి ఆ పార్టీ నేతలు చేసిన కృషిని ఆ పార్టీకి వచ్చిన ఓట్ల సంఖ్యతో బేరీజు వేయనక్కరలేదు గానీ, జరిగిన పరిణామాలను బట్టి చూస్తే మాత్రం ఆ నినాదానికీ, తదుపరి పరిణామాలకూ ఎక్కడా పొంతన కుదరడం లేదు. ఏడు కిరణాల మధ్య జిగేల్‌మని మెరుస్తున్న పాళీని ఎన్నికల గుర్తుగా ఎంచుకున్న ఈ పార్టీకి విరాళాలు కూడా వచ్చాయి. వచ్చిన లక్షా పదివేల డెబ్భై అయిదు రూపాయలలో ఖర్చులు పోగా, ఇంకా డెబ్భై అయిదు రూపాయలు బ్యాంకు ఖాతాలో నికరంగా మిగిలే ఉన్నాయి. బాగుంది. విరాళాల దుర్వినియోగం జరగనే లేదు. ఈ విశేషాలను బట్టి చూస్తే.. తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్సీపీఐలోకి వచ్చిన వారు ఆ పార్టీ నినాదం చూసి ఆకర్షితులై ఇందులోకి వచ్చారనుకోవడానికి ఇసుమంత ఆధారం కూడా కనిపించడం లేదు. మరి ఎందుకు మారినట్టు? పార్టీ ఫిరాయింపుదార్లుగా ముద్ర పడకూడదనే ఉద్దేశంతోనే, వారు మూకుమ్మడిగా పార్టీ మారారన్నది చెప్పకనే చెబుతున్నది. అంత అవసరం ఏమొచ్చిందీ అంటే... అసలు సిసలు తృణమూల్ కాంగ్రెస్ తమదేనని, కాబట్టి తమనే అసలైన తృణమూల్‌గా గుర్తించాలని ఈ 20 మందీ వెళ్లి ఎన్నికల కమిషన్‌ను అభ్యర్థించాలి. ఎన్నికల కమిషన్ అవునని అంగీకరించడానికి చాలా కసరత్తు చేయవలసి ఉంటుంది. ముఖ్యంగా సమయం.

ఈ డిజిటల్ యుగంలో దీర్ఘకాలం ఎదురుచూసే సహనశీలురు అరుదు. అందుకే ఒక్క దెబ్బతో-- ఒక కొత్త వ్యూహంతో-- పాత మిత్రులతో కలిసి కాక, పార్లమెంటులో విడిగా ప్రత్యేకంగా కూర్చునే వీలును సాధించుకున్నారు. బాగు బాగు... మామూలుగా అయితే ఒక రాజకీయపక్షం మాత్రమే మరో పార్టీలో విలీనం కావచ్చు. ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఆ కొత్త పార్టీలో తమ పాత పార్టీ విలీనం అయ్యింది కనుక తామూ అందుకు అంగీకరిస్తున్నట్టు చెప్పుకోవచ్చు. అప్పుడు ఫిరాయింపుల నిరోధక చట్టం వర్తించదు. కానీ ఇప్పుడు మూడింట రెండు వంతుల మంది మేము ఫలానా పార్టీలో చేరిపోయామని ప్రకటించుకోవడం వల్ల అనేక విధాలుగా అందరికీ శిరోభారం తగ్గినట్టే.

## టిడిపి కార్యకర్త పలుచూరి గంగయ్య ని పరామర్శించిన మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూలై 4**





లక్కిరెడ్డిపల్లి గ్రామం రాచపల్లికి చెందిన టిడిపి కార్యకర్త పలుచూరి గంగయ్య కి గత కొన్ని రోజుల క్రితం కారు యాక్సిడెంట్ జరిగి చెయ్యి విరగడంతో సర్జరీ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో వారి నివాసం కు వెళ్లి పరామర్శించి, వారికి ధైర్యం చెప్పి తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తనయుడు టిడిపి యువ నాయకులు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ , మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫీ నాయక్ ,హాస్పిటల్ కమిటీ సభ్యులు కొండూరు వెంకటరామరాజు , చెల్లు గంగరాజు, చెల్లు చంద్ర, అశోక్, వెంకట్ రెడ్డి, పృధ్విరాజ్, చింతకుంటపల్లి బాబు, డీలర్ అన్వర్ భాష, తెలుగు యువత అధ్యక్షుడు పకీరయ్య, కావలి ఆంజనేయులు ధర్మారెడ్డి,గ్రామ టిడిపి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

### రాష్ట్రానికి ఆదర్శంగా నలగంపల్లి

## నెట్‌జీరో విధానం

మొదటి పేజీ తరువాయి

కుప్పం, జూలై 4: నెట్‌జీరో విధానాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న నలగంపల్లి గ్రామాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా నిలబెట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. కుప్పం పర్యటన రెండో రోజు శనివారం నలగంపల్లిలోని నెట్ జీరో విధానాన్ని అమలు చేస్తోన్న ఇళ్లను సందర్శించిన ముఖ్యమంత్రి....సోలార్ రూఫ్‌టాప్ సోలార్, ఇండక్షన్ కుక్‌టాప్‌లు, వర్షపు నీటి సంరక్షణ, కిచెన్ కంపోస్టింగ్, టెర్రస్ గార్డెనింగ్ వంటి విధానాలను పరిశీలించారు. నలగంపల్లి నమూనాను కేస్ స్టడీగా తీసుకుని కుప్పం వ్యాప్తంగా నెట్‌జీరో విధానాన్ని విస్తరించాలని అధికారులను ఆదేశించారు.సర్క్యులర్ ఎకానమిని గ్రామస్థాయిలో అమలు గ్రామంలోని ఓ ఇంటిని సందర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు... సోలార్ ప్యానెళ్ల సంఖ్య, విద్యుత్ ఉత్పత్తి, ఇంటి అవసరాలకు సరిపోతుందా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. సోలార్ విద్యుత్‌తో ఇండక్షన్ స్టవ్‌లను ఉపయోగిస్తూ నెలకు సుమారు రూ.400 వరకు ఆదా చేస్తున్నామని లబ్ధిదారులు వివరించారు. వర్షపు నీటి సంరక్షణ, కిచెన్ కంపోస్ట్ ద్వారా వ్యర్థాల నిర్వహణ, కిచెన్ గార్డెన్, టెర్రస్ గార్డెన్ నిర్వహణను కూడా సీఎం పరిశీలించారు. నెట్‌జీరో విధానంలో భాగంగా ఈవీ వాహనాల వినియోగాన్ని కూడా చేర్చాలని ముఖ్యమంత్రి సూచించారు. సర్క్యులర్ ఎకానమిని గ్రామస్థాయిలో అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. నలగంపల్లి అనుసరిస్తున్న విధానం రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.ఇండక్షన్‌తో భద్రత ఇండక్షన్ స్టవ్‌లతో ప్రస్తుతం అన్ని రకాల వంటలు చేసుకునే సాంకేతికత అందుబాటులోకి వచ్చిందని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇప్పటికే ఇండక్షన్ స్టవ్‌లను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. గ్యాస్ లీకేజీ ప్రమాదాలు తగ్గడంతో పాటు భద్రత పెరుగుతుందని గ్రామస్థులు సీఎంకు వివరించారు. కుప్పంలో రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థ విస్తరణ ద్వారా 7,489 మంది ఎస్సీ, ఎస్టీలు, 39,215 మంది బీసీలు, 7,381 మంది ఓసీ కుటుంబాలకు ప్రయోజనం చేకూరేలా చర్యలు చేపడుతున్నట్లు సీఎంకు అధికారులు వివరించారు. ఈ విధానాన్ని కుప్పం అంతటా విస్తరించి ప్రజల విద్యుత్ వ్యయాన్ని తగ్గిస్తూ పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

## రంకెలు వేసినంత మాత్రాన..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మొత్తం అప్పు రూ.5.16 లక్షల కోట్లు అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పిన మాటలు అవాస్తవమని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ చేసిన రూ.15 వేల కోట్ల అప్పును కూడా బీఆర్ఎస్ ఖాతాలో చూపారని విమర్శించారు. రంకెలు వేసినంత మాత్రాన అంకెలు మారిపోవంటూ ఘాటుగా స్పందించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. " బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయేనాటికి చెల్లించాల్సిన మొత్తం అప్పు రూ.4.14 లక్షల కోట్లు మాత్రమే. కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్ వంటి పథకాలను కేసీఆర్ అమలు చేశారు. నిధులు లేవని కేసీఆర్ ఏనాడూ సంక్షేమ పథకాలను ఆపలేదు. ఎన్నో చేస్తామని ఆనాడు కాంగ్రెస్ నేతలు బాండ్లు రాసిచ్చారు. కాంగ్రెస్ నేతల అనుభవం స్కామ్‌లు చేసేందుకే ఉపయోగపడుతోంది" అని విమర్శించారు.

## అయోధ్య విరాళాల లెక్కింపు..

మొదటి పేజీ తరువాయి

అదే విధంగా సదరు సిబ్బంది ఎలాంటి జేబులు లేని (పాకెట్‌లెస్ డ్రెస్) ప్రత్యేకమైన దుస్తులను ధరించాలని ఆదేశాలు జారీ చేసింది. ఇకపై, హుండీ లెక్కింపు హాలులోకి సిబ్బంది ప్రవేశించడానికి ముందు వారికి రెండంచెల భద్రతా తనిఖీలు నిర్వహించనున్నారు.

విరాళాల లెక్కింపు విధానం (జశీబత్‌ఱఅస్త్రూతీశీఎవం)లో కూడా సమూల మార్పులు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఇకనుంచి సిబ్బంది బల్లలు, కుర్చీల వద్ద కాకుండా, నేలపై కూర్చొనే విరాళాలను లెక్కిస్తారని తెలిపారు. నగదు, ఇతర విలువైన వస్తువులు దాచుకొనేందుకు అవకాశం లేకుండా ఉండేలా సిబ్బందికి జేబులు లేని ముదురు నీలం రంగు యూనిఫాం ఇవ్వనున్నారు.

భక్తుల విశ్వాసానికి విఘాతం

ఈ కేసు దర్యాప్తులో భాగంగా 'శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్' ఖాతాలపై ఆడిట్ నిర్వహించడానికి సిట్ సిద్ధమవుతున్నట్లు అధికారులు వెల్లడించారు. గత ఐదేళ్లలో ఆలయ నిర్మాణానికి అయిన ఖర్చులు, ఆలయానికి వచ్చిన విరాళాలు, నిధులను వారు సమీక్షించనున్నారు. దొంగలించిన నగలను ఎవరూ గుర్తు పట్టకుండా ఉండడానికి నిందితులు వాటిని కరిగించి.. బంగారు బిస్కెట్లుగా మార్చుకొని ఉంటారని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

### రాష్ట్ర అభివృద్ధి చూడలేకే

## జగన్ కుట్రలు: ఎంపీ కలిశెట్టి

మొదటి పేజీ తరువాయి

రాజాం: ఉత్తరాంధ్ర ప్రగతిని కళ్లారా చూస్తున్నామని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. ఏపీలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే మార్గదర్శకమని చెప్పారు. విజయనగరం జిల్లా రాజాం తెదేపా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేకే జగన్ కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. " రాష్ట్ర పరువును దిల్లీలో తీసేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు. సొంత జిల్లా కడపలో స్టీల్‌ప్లాంట్‌కు శంకుస్థాపన చేసినా పూర్తి చేయలేదు. ఐదేళ్లలో ఒక్కపని కూడా పూర్తి చేయలేకపోయారు. అభివృద్ధిలో ఏపీ అగ్రస్థానానికి చేరుకుంటుందని మోదీ ప్రశంసించారు. విద్య, ఐటీ, నీటిపారుదల రంగాల్లో ఏపీని ప్రధాని మెచ్చుకున్నారు. మౌలిక వసతులు, సాగు, సాంకేతికత రంగాల్లో రాష్ట్రాన్ని ప్రశంసించారు. మిగతా రాష్ట్రాలు రోల్ మోడల్‌గా తీసుకోవాలని మోదీ చెప్పారు. కానీ, జగన్ మాత్రం విమర్శిస్తూనే ఉన్నారు. ప్రజలు.. వైకాపాకి భవిష్యత్‌లో మరింత బుద్ధి చెప్పడం ఖాయం" అని కలిశెట్టి అన్నారు.

## అభివృద్ధి కార్యాక్రమాల్లో వేగం పెంచాలి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,జూలై4:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో వేగం పెంచాలని, ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. క్యూర్ పరిధిలో అఫర్డబుల్ ఎల్ఐజి అర్బన్ హౌసింగ్ స్కీమ్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణంపై శనివారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా పేదల సొంతింటి కలను నెరవేర్చాలన్న సంకల్పంతో గ్రామీణ ప్రాంతాలలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం విజయవంతమైంది. ఇది దేశానికే ఆదర్శంగా నిలిచింది. ఇదే స్ఫూర్తిని క్యూర్ పరిధిలో చేపట్టబోయే అఫర్డబుల్ ఎల్ఐజి అర్బన్ హౌసింగ్ పై కూడా చూపించాలన్నారు. క్యూర్ పరిధిలో పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకొని పేదలు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలో ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఆలోచనల మేరకు రెవెన్యూ , హౌసింగ్ విభాగాల అధికారులు సమిష్టిగా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వీలైనంత త్వరితగతిన పేదలకు ఇళ్లు అందించే విధంగా స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఇప్పటికే ఖరారైన స్థలాలలో పొజిషన్ తీసుకొని ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన కార్యాచరణను వేగవంతంగా రూపొందించాలి. ఇంకా కొన్ని నియోజకవర్గాలలో స్థలాలను గుర్తించి తక్షణమే ఖరారు చేయాలి. క్యూర్ పరిధిలోని 26 నియోజకవర్గాలకు గాను ప్రతి నియోజకవర్గంలో తొలి విడతలో 500 ఇళ్లు నిర్మిస్తున్నాం. ఈ ఇళ్లకు సంబంధించి టెండర్లను వీలైనంత త్వరలో ఖరారు చేస్తాం అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పది ఆర్డీవో, 107 తహశీల్దార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్‌కు సంబంధించి రెండు డిఐజి , నాలుగు జిల్లా సబ్ రిజిస్ట్రార్ 52 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మిస్తున్నాం. ఈ భవనాలన్నీ ఒకే డిజైన్‌లో ఉంటాయన్నారు. ఈ భవనాలన్నీ ఒకే నమూనాలో, ఆధునిక సదుపాయాలతో, ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా నిర్మిస్తున్నాం.

# యుద్ధం వేళ

## ఇంధన సంక్షోభాన్ని అధిగమించాం

మొదటి పేజీ తరువాయి

పశ్చిమాసియా యుద్ధం కారణంగా ప్రపంచ ఇంధన మార్కెట్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని ప్రధాని తెలిపారు. ఈ సమయంలో భారత్‌లో ఇంధన కొరత వస్తుందని కొందరు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ప్రతిపక్షాలను ఉద్దేశించి ఆరోపించారు. ఏప్రిల్ నుంచి జూన్ మధ్యకాలంలో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు భారీగా పెరగడంతో ప్రభుత్వ చమురు మార్కెటింగ్ సంస్థలు రూ.75 వేల కోట్లకు పైగా నష్టాన్ని భరించాయని తెలిపారు. ప్రజలపై భారం పడకుండా కేంద్ర

ప్రభుత్వం లీటరుకు రూ.10 ఎక్సైజ్ సుంకాన్ని కూడా తగ్గించిందని పేర్కొన్నారు. భారత్‌కు పెద్దగా చమురు నిల్వలు లేవని గుర్తుచేసిన ప్రధాని.. యుద్ధం సమయంలో ముడి చమురు ధర బ్యారెల్‌కు 70 డాలర్ల నుంచి 120 డాలర్లకు పెరిగిందన్నారు. కొన్ని దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు 40-50 శాతం పెరగడమే కాకుండా రేషన్ విధానం కూడా అమలు చేశారని చెప్పారు. అయితే భారత్‌లో మాత్రం ఒక్కరోజు కూడా ఇంధన కొరత తలెత్తలేదని స్పష్టం చేశారు. సంక్షోభానికి ముందు భారత్ కేవలం 25-26 దేశాల నుంచే ఇంధనం దిగుమతి చేసుకునేదని.. కానీ యుద్ధం ప్రారంభమైన తర్వాత భారత దౌత్యపరమైన ప్రయత్నాల వల్ల 40కిపైగా దేశాల నుంచి చమురు, ఇంధనం దిగుమతి చేసుకున్నామని ప్రధాని వెల్లడించారు. దేశ ప్రయోజనాలు, ప్రజల సంక్షేమమే భారత్‌కు అత్యంత ప్రాధాన్యం అనే సందేశాన్ని ప్రపంచానికి ఇచ్చామని అన్నారు. భారత్‌కు అవసరమైన ఎల్పీజీలో దాదాపు 60 శాతం దిగుమతుల ద్వారానే వచ్చేదని.. అందులో 90 శాతం హార్ముజ్ జలసంధి మార్గంలో గల్ఫ్ దేశాల నుంచే వచ్చేదని తెలిపారు. యుద్ధం కారణంగా సరఫరా దాదాపు నిలిచిపోయిన సమయంలో రిఫైనరీల సామర్థ్యాన్ని వినియోగించి కేవలం ఏడు రోజుల్లోనే దేశీయ ఎల్పీజీ ఉత్పత్తిని 35 వేల మెట్రిక్ టన్నుల నుంచి 54 వేల మెట్రిక్ టన్నులకు పెంచామని చెప్పారు. ఇప్పటివరకు ఎల్పీజీ ఉత్పత్తి చేయని కొన్ని ర్గి÷నైరీలను కూడా ఈ అవసరానికి అనుగుణంగా మార్చినట్లు తెలిపారు.దేశవ్యాప్తంగా పైప్ ద్వారా సహజ వాయువు కనెక్షన్లను వేగంగా విస్తరించామని, 11 లక్షలకుపైగా కుటుంబాలకు కొత్త పీఎన్‌జీ కనెక్షన్లు అందించామని ప్రధాని వెల్లడించారు.మార్కెట్ అంచనాల ప్రకారం గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ ధర రూ.2,000 వరకు చేరే అవకాశం ఉన్నప్పటికీ.. ప్రస్తుతం రూ.950లోపే అందిస్తున్నామని పేర్కొన్నారు. పశ్చిమాసియా యుద్ధం 21వ శతాబ్దంలోనే అతిపెద్ద ఇంధన సంక్షోభానికి కారణమైందన్నారు. సమస్యను ముందుగానే అంచనా వేసి సరైన నిర్ణయాలు తీసుకున్నాం. దేశ వనరులను సమర్థంగా వినియోగించాం. దౌత్య శక్తిని సానుకూలంగా ఉపయోగించాం. అందుకే భారత్ ఈ సంక్షోభాన్ని విజయవంతంగా అధిగమించిందని చెప్పారు. ఇర పచ్‌పద్రా రిఫైనరీతో భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద రిఫైనింగ్ దేశంగా మరింత బలోపేతమవుతోందని ప్రధాని తెలిపారు. ఈ సమగ్ర ర్గి÷నైరీకి ఏడాదికి 2.4 మిలియన్ మెట్రిక్ టన్నుల పెట్రోకెమికల్ ఉత్పత్తి సామర్థ్యం ఉందన్నారు. ఇది దేశ ఇంధన భద్రతను పెంచడంతో పాటు పెట్రోకెమికల్ రంగంలో స్వయం సమృద్ధికి దోహదపడుతుందని.. వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. అదనంగా జైపూర్ మెట్రో రెండో దశ, రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టులు, జాతీయ రహదారులు, బికానేర్ సోలార్ పార్కులు, విద్యుత్ ప్రసార లైన్లు సహా పలు అభివృద్ధి ప్రాజెక్టులను కూడా ప్రధాని దేశానికి అంకితం చేశారు.

## మిడ్జిల్‌లో నాటిన మొక్క ..మహావృక్షమైంది



మొదటి పేజీ తరువాయి



హైదరాబాద్ రాష్ట్రానికి తొలి సీఎంగా చేసిన బూర్గుల రామకృష్ణారావు మహబూబ్‌నగర్ బిడ్డే. ఎంపీగా, కేంద్రమంత్రిగా దేశానికి సేవలందించిన జైపాల్‌రెడ్డి ఈ జిల్లా బిడ్డే. 2006లో జడ్పీటీసీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన నన్ను ఇక్కడి ప్రజలు అక్కున చేర్చుకున్నారు. నాది ఈ నియోజకవర్గం కాకపోయినా.. నమ్మకంతో గెలిపించారు. మీరు నాపై పెట్టిన నమ్మకమే.. ఇవాళ నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చిందని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు మండలాలు 2006లో డార్క్ మండలాలుగా ఉండేవి. నా రాజకీయ జీవితంలో కీలకమైన మిడ్జిల్ మండలానికి ఏదైనా చేయాల్సిన బాధ్యత నాపై ఉంది. ఈ మండలాన్ని దత్తత తీసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కోరుతున్నానని ప్రకటించారు. నేను ఏనాడూ పదవి, అధికారాన్ని దుర్వినియోగం చేయలేదు. వందేళ్లుగా కులగణన జరగలేదు. రాష్ట్రంలో కులగణన చేపట్టి దేశానికే దిక్సూచిగా నిలిచాం. దొర దురహంకారాన్ని మరోసారి బొందపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ కోసం పోరాడిన గద్దర్ అన్నను దొర గడీ ముందు గంటల కొద్దీ నిలబెట్టారు. రాష్ట్రంలో పదేళ్లపాటు పేదలకు సొంతింటి కల నెరవేరలేదు. ఈ ప్రభుత్వం గ్రామగ్రామాన ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి పేదల కలను సాకారం చేస్తోంది. రూ.70వేల కోట్ల అప్పు ఉన్న రాష్ట్రాన్ని రూ.8.50 లక్షల కోట్ల అప్పుల స్థాయికి దిగజార్చారు. కేసీఆర్ ఏ గ్రామంలోనైనా డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చారా? మూడెకరాల భూమి ఇచ్చారా? కోటి ఎకరాలకు నీరు ఇచ్చారా?ఇంటికో ఉద్యోగం ఇచ్చారా? అంటూ ప్రజలను ప్రశ్నించారు. ఇసుక దోపిడీకి అడ్డువచ్చిన నేరెళ్ల దళితులను లారీలతో తొక్కించారు. పదేళ్లు తన కుటుంబానికి, బంధువులకు తప్ప.. ఎవరికైనా ఉద్యోగాలు, పదవులు వచ్చాయా అని అన్నారు. కేసీఆర్ కుటుంబం దోపిడీలు, దొంగతనాలు మళ్లీ మొదలు కావడానికి ప్రజాపాలన పోవాలా? కేసీఆర్‌కు గజ్వేల్‌లో వెయ్యి ఎకరాల ఫామ్‌హౌస్ ఎలా వచ్చిందన్నారు. కేటీఆర్, కవిత, హరీశ్‌రావుకు రూ.వేల కోట్ల విలువైన భూములు, ఫామ్‌హౌస్‌లు ఎక్కడి నుంచి వచ్చాయని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మిడ్జిల్ డార్క్ మండల కాదు.. వెలుగు రేఖ అని నిరూపించాలన్నారు. 2006లో జెడ్పీటీసీగా తనపై పోటీ చేసిన రబ్బానీకి ప్రభుత్వ పదవి ఇస్తామని చెప్పారు. పేదల మధ్య పెరిగిన తనకు పేదల కష్టాలు, సమస్యలు తెలుసని అన్నారు. కానీ దొరలకు గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలనే ఆలోచన ఉండదన్నారు. అన్ని గ్రామాల్లో సమస్యలు పరిష్కారమైతే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క,ఎంపి మల్లు రవి, జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సుంకిరెడ్డి మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

ఈనెల 12వ తేదీ (ఆదివారం) వరకు కొనసాగనున్న కంటి వైద్య శిబిరం సేవలు.కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకండి.ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని,కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోండి.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలను పూర్తిగా ఉచితంగా అందించాలనే లక్ష్యంతో.ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. సహకారంతో.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన..ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏ టాస్క్. సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. మాట్లాడుతూ."ఐక్యత ఆరోగ్య భరోసా" కార్యక్రమంలో భాగంగా గత రెండేళ్లుగా నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో నాలుగు మెగా ఉచిత కంటి వైద్య శిబిరాలను మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులైన శంకర నేత్రాలయ చెన్నై వారి సంయుక్త భాగస్వామ్యంలో విజయవంతంగా నిర్వహించామని,ఇప్పుడు ఐదవ శిబిరాన్ని తలకొండపల్లి మండలం మరియు పరిసర గ్రామాల ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని పేర్కొంటూ,కంటి చూపు భగవంతుడు ప్రసాదించిన అమూల్యమైన వరమని, చిన్నచిన్న కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయడం వల్ల భవిష్యత్తులో తీవ్రమైన ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుందని,అందుకే ప్రతి ఒక్కరూ ముందస్తుగా కంటి



పరీక్షలు చేయించుకుని ఈ ఉచిత శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు,ఈ శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు,ఉచిత కంటి అద్దాల పంపిణీతో పాటు,కంటి శుక్లాలు (క్యాటరాక్ట్) ఉన్న వారికి ఇక్కడే ఏర్పాటు చేసిన మొబైల్ సర్జికల్ యూనిట్‌లో పూర్తిగా ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు తెలిపారు,ఇప్పటి వరకు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాలుగు ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా 569 మంది నిరుపేద కుటుంబాలకు చెందన పేషేంట్లకు ఉచిత కంటి శుక్లాల శస్త్రచికిత్సలు,10 వేల మందికి పైగా ఉచిత కంటి అద్దాల పంపిణీ చేసినట్లు తెలిపారు,ప్రజల ఆరోగ్యమే తమకు అత్యంత ప్రాధాన్యమని, భవిష్యత్తులో మరిన్ని గ్రామాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలను విస్తరించనున్నట్లు పేర్కొన్నారు,ఈ సందర్భంగా మాట్లాడిన అతిథులు. గ్రామీణ ప్రాంత పేదలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువస్తూ ప్రజా సేవను చేతల్లో చూపిస్తున్న నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. కొనియాడారు,వందలాది మందికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు, వేలాది మందికి ఉచిత కంటి అద్దాలు అందించడం అభినందనీయమని పేర్కొంటూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు,శిబిరానికి తలకొండపల్లి మండలం మరియు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు, వైద్యుల బృందం పేషెంట్లను పరీక్షించి అవసరమైన వారికి ఉచిత అద్దాలు అందించగా, శస్త్రచికిత్స అవసరమైన వారిని ఉచిత ఆపరేషన్ కోసం నమోదు చేశారు,ఈ కార్యక్రమంలో.శంకర నేత్రాలయ ఎన్ఆర్ఐ సభ్యులు నారాయణ రెడ్డి గారితో పాటు,స్థానిక ఎంపిడివో. ఎం.సీతారావమ్మ,స్థానిక సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ తో పాటు వివిధ గ్రామాల సర్పంచ్ లు భారతమ్మ,అనిత శ్రీనివాస్,జంగమ్మ బాలస్వామి,నిర్మల శ్రీశైలం, కళ్యాణ్ నాయక్, ఉప సర్పంచ్ లు ఈశ్వర్ ముదిరాజ్, విజయ్ కుమార్ గుప్తా,రమేష్ యాదవ్,నరసింహ,రమేష్ నాయక్,గోపాల్ నాయక్,సీనియర్ నాయకులు అంజయ్య గుప్తా,మాజీ సర్పంచ్ లు వెంకట్రాం రెడ్డి,అనురాద .నరేందర్. తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీల భర్తీకి స్పాట్ కౌన్సిలింగ్,



**టి .జి. ఎస్. డబ్ల్యు ,ఆర్. ఐ. ఈ. ఎస్, సమన్వయకర్త రామ కళ్యాణి,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 4, 2026:**

2026 - 2027 విద్యా సంవత్సరమునకు గాను తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థచే నడుపబడుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం గ్రూపులలో మిగిలి ఉన్న ఖాళీలను భర్తీకి స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ / టి జి ఎస్ డబ్ల్యు ఆర్ ఐ ఈ ఎస్ సమన్వయకర్త రామ కళ్యాణి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని బాలుర (బెల్లంపల్లి, సిఓఈ జైపూర్, మంచిర్యాల, కాసిపేట)/ బాలికల (లక్షెట్టిపేట, చెన్నూర్, మందమర్రి, బెల్లంపల్లి) జూనియర్ కళాశాలల యందు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం గ్రూపులలో అతి కొద్ది ఖాళీలను, బాలికలచే భర్తీ చేయుటకు గాను, బాలికలకు లక్షెట్టిపేట లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, బాలురకు జైపూర్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ఈ నెల 6వ తేదీన స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన బాలికలు ఈ నెల 6వ తేదీ ఉదయం 9 గంటలకు లక్షెట్టిపేటలో, బాలురు జైపూర్ లో తమ అర్హతలను తెలియజేసే ఒరిజినల్ సర్టిఫికెట్లు, నకలు ప్రతులతో



హాజరు కావలసి ఉంటుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు దరఖాస్తుల రిజిస్ట్రేషన్, మధ్యాహ్నం 1 గంట తర్వాత మెరిట్ జాబితా ప్రకటన, 2 గంటల తర్వాత కౌన్సిలింగ్ నిర్వహించి, సీట్లు కేటాయించిన జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.అభ్యర్థులు రాష్ట్రంలో మార్చి, 2026 నిర్వహించిన పరీక్షలలో ఒకే ప్రయత్నంలో ఎస్.ఎస్.సి./ సి.బి.ఎస్.ఈ./ ఐ.సి.ఎస్.ఈ. ఉత్తీర్ణులై ఉండాలని, 10వ తరగతిలో వచ్చిన మార్కుల ప్రాతిపదికన మెరిట్ లో, కుల ప్రాతిపదికన, అడ్మిషన్లు కల్పించడం జరుగుతుందని, అభ్యర్థులు మంచిర్యాల / ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో దరఖాస్తు చేసుకోవాలని, 10వ తరగతిలో తెలుగు మీడియంలో చదివిన విద్యార్థులు కూడా ఇంగ్లీష్ మీడియం కళాశాలలలో దరఖాస్తు చేసుకోవచ్చని, ఒరిజినల్ ఎస్.ఎస్.సి. మార్కుల మెమో ప్రతిని కౌన్సెలింగ్ సమయంలో సమర్పించాలని, అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతంలో 2 లక్షల రూపాయలు, గ్రామీణ ప్రాంతంలో 1 లక్ష 50 వేల రూపాయల లోపు ఉండాలని, ఇందుకు సంబంధించిన ఆదాయ ధృవీకరణ పత్రాన్ని జనవరి 1, 2026 న / అంతకుముందు తేదీలో తహశీల్దార్ చే జారీ చేయబడి ఉండాలని తెలిపారు. అభ్యర్థుల వయస్సు ఆగస్టు 31, 2026 నాటికి 17 సంవత్సరాలు మించకూడదని, ఎస్.సి. అభ్యర్థులకు ఒక సంవత్సరం సడలింపు ఉంటుందని, అభ్యర్థులు కేటాయించిన సంస్థలో అడ్మిషన్ పొందే సమయంలో, విద్యార్హతలకు సంబంధించిన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు, సంబంధిత తహశీల్దార్ జారీ చేసిన ఒరిజినల్ కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలను సమర్పించాలని, 2026-27 తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల అర్హత పరీక్ష రాసినటువంటి బాల బాలికలకు ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇదివరకు జోనల్ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారు, వివిధ కళాశాలలో దరఖాస్తు సమర్పించిన వారు కూడా స్పాట్ కౌన్సిలింగ్ కు హాజరుకావాలని, అడ్మిషన్ పొందిన వారు మరుసటి రోజు కళాశాలలో చేరవలసి ఉంటుందని తెలిపారు. ఈ నెల 10వ తేదీ నాటికి ఒరిజినల్ సర్టిఫికెట్లు సమర్పించని యెడల అడ్మిషన్ రద్దు చేయబడుతుందని తెలిపారు.

# అశ్వారావుపేట మున్సిపల్ కౌన్సిల్ కీలక నిర్ణయాలు చైర్పర్సన్ శశికళ

**వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు కీలక సూచనలు**

**గాంధీ బొమ్మ సెంటర్ విస్తరణ నుంచి వనమహోత్సవం వరకు పలు అభివృద్ధి పనులకు ఆమోదం**

**జనసముద్రంన్యూస్ అశ్వారావుపేట, జూలై 4:**

మున్సిపాలిటీలో శనివారం నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో పట్టణాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించి ముఖ్యమైన తీర్మానాలను ఆమోదించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి జూపల్లి శశికళ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైస్ చైర్మన్ శ్రీ జూపల్లి రమేష్ బాబు అభివృద్ధి కార్యక్రమాల అమలుపై పలు సూచనలు చేశారు.సమావేశంలో పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ విస్తరణ, పక్కా డ్రైన్ నిర్మాణం, సుందరీకరణ పనులు



చేపట్టాలని కౌన్సిల్ నిర్ణయించింది. అలాగే మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డుల్లో మురుగునీటి పారుదల సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేలా అవసరమైన ప్రాంతాల్లో కల్వర్టుల నిర్మాణ పనులకు ఆమోదం తెలిపింది.

అదేవిధంగా స్వచ్ఛ భారత్ మిషన్ (అర్బన్)--2.0 పథకం కింద కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పట్టణ పారిశుద్ధ్య మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన నిర్మాణ పనులు చేపట్టేందుకు కౌన్సిల్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆధునికంగా తీర్చిదిద్దే దిశగా ఈ నిర్ణయాలు ఉపయోగపడతాయని సభ్యులు అభిప్రాయపడ్డారు.రానున్న వనమహోత్సవం--2026 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు మొక్కల కొనుగోలు, మొక్కలు నాటేందుకు అవసరమైన కార్మికుల నియామకం, వాటి సంరక్షణ కోసం ట్రీ గార్డుల కొనుగోలు తదితర అంశాలకు సంబంధించిన తీర్మానాలను కూడా సమావేశంలో ఆమోదించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి జూపల్లి శశికళ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, పరిశుభ్రమైన
వాతావరణం, పర్యావరణ పరిరక్షణ, పట్టణ సుందరీకరణ లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తామని తెలిపారు.

వైస్ చైర్మన్ శ్రీ జూపల్లి రమేష్ బాబు మాట్లాడుతూ కౌన్సిల్ ఆమోదించిన అభివృద్ధి పనులను పారదర్శకంగా, నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మున్సిపాలిటీ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ తూడి దిలీప్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజినీర్ శ్రీ వేముల సురేష్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వీరుడు "దొడ్డి కొమురయ్య"

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 4, 2026:**

నిజాం నిరంకుశ పాలనలో ప్రజల సంక్షేమం, భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ సాయుధ ఉద్యమంలో దొడ్డి కొమురయ్య అలుపెరుగని పోరాటం చేశారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమరయ్య వర్ధంతి ఉత్సవాలకు వివిధ శాఖల అధికారులు, వివిధ కుల



సంఘాల ప్రతినిధులు, వెనుకబడిన తరగతుల కులాల సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై దొడ్డి కొమురయ్య చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో అణిచివేతకు గురవుతున్న ప్రజల ఆత్మగౌరవం, భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటం ఉద్యమంలో దొడ్డి కొమురయ్య వీరోచిత పోరాటం చేశారని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితులపై చైతన్యపరిచి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేశారని తెలిపారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం దొడ్డి కొమురయ్య చేసిన పోరాటం యువతకు మార్గదర్శకమని తెలిపారు. దేశ స్వాతంత్రం, ప్రజల సంక్షేమం కోసం విరోచితంగా పోరాడి, ప్రాణ త్యాగాలు చేసిన మహనీయుల చరిత్రను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ఏసీపీ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ





**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 4 జులై**

గ్రామాలలో సీసీ కెమెరాలు నిర్మించుకోవాలని ఏసిపి సూచన.జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో యువత ఆధ్వర్యంలో పోలీస్ శాఖ వినూత్న రీతిలో డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ప్రమాణం చేయించారు. తేదీ: 4 -జులై - 2026 శనివారం రోజున ఎసిపి హుజురాబాద్ మాధవి మేడం అలాగే జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ విలసాగర్ గ్రామంలో యువతకు డ్రగ్స్ కి దూరంగా ఉండాలని యువత ఎలాంటి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడవద్దని, సీసీ కెమెరాల వల్ల ప్రయోజనాల గురించి తెలియజేస్తూ ప్రతి ఊరిలో సీసీ కెమెరాలు పెట్టాలని అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. చదువులతో అందలాలు అధిరోహించాలని విలాసాగర్ గ్రామంలో అక్రమ ఇసుక రవాణాకు యువత దూరంగా ఉండాలని హితోపదేశం చేశారు. మత్తుకు బానిసగా కాకుండా భవిష్యత్తుకు రాజమార్గాలు నిర్మించుకోవాలని సూచించారు. యువత చే ప్రతిజ్ఞ చేపించినారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 4, 2026:**

ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులను ఆకస్మికంగా సందర్శించి పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ



ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.అంతకుముందు నస్పూర్ మండల కేంద్రంలో గల ఈ.వి.ఎం. గోదాము వద్ద భద్రత చర్యలను




పరిశీలించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వి.వి. పాట్ల భద్రతకు పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టడం జరిగిందని, సి.సి. కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మా మా బాధలు పట్టించుకునే అధికారలు లేరా

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి కండ్లే శ్రావణ్ కుమార్**

జులై 4 మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని మల్యాల గ్రామపంచాయతీ పరిధిలో గల దొంగ పెల్లి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా మా రోడ్లను బాగు చేసే నాధుడే లేడా అని గిరిజన కాలనీలకు చెందిన గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎన్నో సంవత్సరాలుగా సర్పంచులు వస్తూ అధికారులు వస్తూ మారుతూనే కాలం గడుస్తుంది సర్పంచులు ఎలక్షన్ సమయంలో హామీలు తప్ప ఇప్పటివరకు రోడ్డు వేసిన వారే లేరు అని అధికారులకు విన్నవించుకుంటున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి మా గ్రామాలను సందర్శించి మాకు వెంటనే రోడ్డును వేయాలని అధికారులకు వారి వారి బాధలను చెప్పుకుంటున్నారు



ఇప్పటికైనా దొంగ పెల్లి గ్రామంలోని వార్డులకు సిసి రోడ్లను మంజూరు చేసి వర్షాకాలం సమయంలో బురదలో నడవకుండా మాకు న్యాయం చేయాలని అలాగే మంచిర్యాల జిల్లా కలెక్టర్ వెంటనే దీనిపై స్పందించి మా గ్రామాలకు రోడ్డు వేసి మమ్ములను ఆదుకోవాలని దొంగ పెల్లి గ్రామ ప్రజలు అధికారులను కోరుకుంటున్నారు

# పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 4,3026:**

రామగుండం పోలీస్ కమిషనరేట్, మంచిర్యాల జోన్ పరిధిలోని భీమారం పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా, అతనికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించినట్లు భీమారం ఎస్ఐ ఎ. రాజేందర్ తెలిపారు.

ఈ నెల 2వ తేదీ మధ్యాహ్నం 2.30 గంటలకు డయల్-100కు చొప్పరి పవన్ ఫోన్ చేసి,తాను ఇంట్లో లేని సమయంలో తన అన్న చొప్పరి శేఖర్ మద్యం మత్తులో ఇంటికి వచ్చి తన భార్యతో గొడవపడుతున్నాడని ఫిర్యాదు చేశాడు.వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న బ్లూ కోల్ట్స్ పోలీసు సిబ్బందితో బోయవాడ,భీమారం నివాసి చొప్పరి శేఖర్ దుర్భాషలాడడమే కాకుండా వారిపై దాడి చేసేందుకు ప్రయత్నించి,విధుల నిర్వహణకు ఆటంకం



కలిగించాడు.పోలీసు సిబ్బంది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి చెన్నూరు కోర్టులో హాజరుపరచగా,కోర్టు అతనికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది.ఈ సందర్భంగా భీమారం ఎస్ఐ ఎ.రాజేందర్ మాట్లాడుతూ,ప్రజలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోరాదని సూచించారు.పోలీసు విధులకు ఆటంకం కలిగించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రముఖ స్వాతంత్ర సేనానిఆల్లూరి. సీతారామరాజు గారి కి ఘన నివాళులు సమర్పించిన గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం.

**జన సముద్రం న్యూస్ జూలై 4 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

భారతీయుల స్వాతంత్ర్యం కోసం మన్యం ప్రజల రక్షణ కోసం బ్రిటిష్ వారితో పోరాడిన మన్యం వీరుడు స్వర్గీయ అల్లూరి సీతారామరాజు గారి జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు సమర్పిస్తున్నట్లు గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల.రవికుమార్ తెలియజేశారు.

దేశ స్వాతంత్ర్యం కోసం తన సర్వస్వం త్యాగం చేసి ఆదివాసి గిరిజనులతో కలసి భారతీయుల కోసం స్వాతంత్ర్య పోరాటం జరిపిన అల్లూరి సీతారామరాజు సేవలను నేటి యువ తరానికి ఆదర్శం కావాలని దేశ అభివృద్ధిలో యువత ప్రధాన భూమిక పోషించాలని అదే మనం అల్లూరికి ఇచ్చే ఘనమైన నివాళి అవుతుందని రామా వజ్జల తెలిపారు.




# వానకాలం వ్యవసాయ సాగుకు సన్నద్ధం కావాలి,

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 4, 2026: తెలంగాణ**

రాష్ట్రంలో వానాకాలం వ్యవసాయ సాగుకు అధికార యంత్రంగం సన్నద్ధం కావాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి అధికారులతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వ్యవసాయం, విత్తనాలు, ఎరువులు, ప్రజారోగ్యం, పంటల వైవిధ్యీకరణ, రైతు రిజిస్ట్రీ, త్రాగునీరు, ఇరిగేషన్, విద్య, వాతావరణ మార్పులు, ఉద్యానవనం, సూక్ష్మ సాగునీరు, ఆయిల్ పామ్ విస్తరణ, మధ్యాహ్న భోజన పథకం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వానాకాలం-2026 సీజన్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు రైతులను సమన్వయం చేసుకుంటూ సన్నద్ధం కావాలని తెలిపారు. రాష్ట్రంలో 138.49 లక్షల ఎకరాలలో సాగు లక్ష్యం నిర్దేశించడం జరిగిందని, రైతులకు అవసరమైన మేరకు 99.13 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, నకిలీ విత్తనాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటికే 510.93 క్వింటాళ్ల నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకుని 68 మందిని అరెస్టు చేసి, 34 క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. జూలై నెలకు అవసరమైన ఎరువులను ముందస్తుగా నిల్వ ఉంచాలని, యూరియా అక్రమ రవాణా, అధిక ధరలకు విక్రయాలు, నిల్వలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, నానో యూరియా వినియోగాన్ని కూడా విస్తృతంగా ప్రోత్సహించాలని సూచించారు. రైతు రిజిస్ట్రీ కార్యక్రమంలో రాష్ట్రం దేశంలో ముందంజలో ఉందని, అర్హులైన ప్రతి రైతు నమోదు పూర్తయ్యేలా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యతనిస్తూ వరితో పాటు పప్పుధాన్యాలు, నూనెగింజలు, చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాలని, ఆయిల్ పామ్ సాగు విస్తరణ, ఉద్యాన పంటల అభివృద్ధి, సూక్ష్మ సాగునీటి ప్రాజెక్టుల అమలులో జిల్లాల వారీగా పురోగతిని వేగవంతం చేయాలని ఆదేశించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు





జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, రాష్ట్రంలోని 33 జిల్లాలలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి, జిల్లా, డివిజన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. సున్నిత ప్రాంతాలలో జ్వరాలపై ప్రత్యేక నిఘా చేపట్టి, ప్రతిరోజూ నివేదికలు పంపాలని, ప్రతి శుక్రవారం "డ్రై డే" కార్యక్రమం నిర్వహిస్తూ దోమల నివారణ చర్యలు, లార్వా నిర్మూలన, ఫాగింగ్, నీరు నిల్వ ఉండే ప్రాంతాలలో శుభ్రత కార్యక్రమాలను ముమ్మరం చేయాలని తెలిపారు. పట్టణాలు, గ్రామాలు, పాఠశాలలు, వసతి గృహాలు, నిర్మాణ ప్రాంతాలలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌లు చేపట్టాలని, గత ఏడాదితో పోలిస్తే డెంగ్యూ, చికెన్‌గున్యా, మలేరియా కేసులు గణనీయంగా తగ్గినప్పటికీ, టైఫాయిడ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు.

గర్భిణుల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ నిరంతరం పర్యవేక్షించాలని, ప్రసవ తేదీలను ముందుగానే గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రులలో మందులు, పరీక్షా కిట్లు, రక్త నిల్వలు, అంబులెన్స్ సేవలు, అత్యవసర చికిత్స సౌకర్యాలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రజారోగ్య పరిరక్షణలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖతో పాటు మున్సిపల్, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, విద్య, ఐసీడీఎస్, గిరిజన సంక్షేమ, రెవెన్యూ శాఖలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. గ్రామాలలో పారిశుద్ధ్యం, త్రాగునీటి నాణ్యత, పాఠశాలలు, వసతి గృహాల పరిశుభ్రత, ప్రజలలో అవగాహన కార్యక్రమాలను నిరంతరం చేపట్టాలని ఆదేశించారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకం పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలలో నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని, ఆహార తయారీ నుంచి పంపిణీ వరకు పరిశుభ్రత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. విద్యార్థుల హాజరుకు అనుగుణంగా ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ ఆధారంగా ఆహార అవసరాలను అంచనా వేసి వ్యర్థాలను నివారించాలని తెలిపారు. ఆహార నాణ్యత, పంపిణీ, పర్యవేక్షణ కోసం డిజిటల్ డ్యాష్‌బోర్డ్‌ను సమర్థంగా వినియోగించాలని, జిల్లా కలెక్టర్లు పథకం అమలును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ వానాకాలంలో రైతులకు, విద్యార్థులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వానకాలం వ్యవసాయ సాగుకు రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడంతోపాటు ప్రత్యామ్నాయ పంటల సాగులో అవసరమైన మెలకువలు అందించడం జరుగుతుందని, రైతు నమోదు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. త్రాగునీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ విద్యార్థులకు అవసరమైన సదుపాయాలపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరేందర్ రాథోడ్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా మాధ్యమిక విద్యాధికారి అంజయ్య, మిషన్ భగీరథ ఈ.ఈ., సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెస్ అకాడమి వేడుకల్.



**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

ఆమనగల్ మున్సిపాలిటీలో దొడ్డి కొమరయ్య 80 వర్ధంతి సందర్భంగా మానస ఫంక్షన్ హాల్ లో అంబేద్కర్ యువజన సంఘం మరియు బుద్దా చెస్ అకాడమీ కాంపిటీషన్లో అంబేద్కర్ యువజన సంఘశీ అధ్యక్షులు లండం చిన్న జంగయ్య. ఆధ్వర్యంలో ఆమనగల్ స్థానిక సిఐ. వెంకటేశ్వర్లు. మరియు ఎస్సై. కోటేశ్వర్. ఆమనగల్ సంఘ సేవకుడు 5వ వార్డ్ కౌన్సిలర్ పాపి శెట్టి రామ్ . ఆమంగల్ స్టూడెంట్స్ తో చెస్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది చెస్ నేషనల్ ప్లేయర్ రిటైర్డ్ ఎచ్ హెమ్. గోపాల్ రెడ్డి సార్ గారు చెస్ కోచ్ మల్లేష్. మీసాల రమేష్. అంబేద్కర్ యువజన సంఘం ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ లండం యాదయ్య. ఉపాధ్యక్షుడు వస్పుల సురేష్ జాయింట్ సెక్రెటరీ ఎండి. అప్సర్ ఎడవల్లి రమేష్ కోశాధికారి లండం గిరి సోషల్ మీడియా ఇన్చార్జ్ మద్దెల మల్లేష్ లండం శివ. వస్పులశేఖర్.అండం మహేష్. తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు పథకం పై దాగుడు మూతలు.

### ప్రణవ్ అన్న పథకం ఏదన్నా.. ?

### పూర్తిస్థాయి పథకాలు అందలేదని హుజురాబాద్ నియోజకవర్గంలో దళిత కుటుంబాల రోదనలు.

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 4 జులై**







హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాలలో దళిత కుటుంబాలకు రావాల్సిన సంక్షేమ పథకమైన దళిత బంధు పథకం పూర్తిస్థాయిలో అందలేదని దళిత కుటుంబాల రోదనలు మిన్నంటుతున్నాయి.

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో హుజురాబాద్ ఉప ఎన్నికల సందర్భంలో దళిత కుటుంబాలకు పథకం ప్రకటించినప్పటికినీ సగం వరకే లబ్ధి పొందిన విషయం విధితమే.

తదనంతరం కొలువు దీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో పూర్తిస్థాయిలో దళిత కుటుంబాలకు దళితబందు పథకం అందిస్తామని హామీ ఇచ్చినప్పటికీ నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమవుతుందని హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలు వాపోతున్నారు.

హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి వొడితల ప్రణవ్ తక్షణమే స్పందించి దళిత కుటుంబాల సంక్షేమం కోరాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

దళిత బంధు పథకంతో దొరలుగా చూడాల్సిన ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు పై దృష్టి కేంద్రీకరించి నియోజకవర్గంలోని పూర్తిస్థాయి నివేదిక తెప్పించుకోవాలని దళిత సంఘాలు కోరుతున్నాయి.

దళిత బంధు పథకం పూర్తి స్థాయిలో అందజేయని పక్షంలో హుజూరాబాద్ నుండి హైదరాబాద్ అసెంబ్లీ వరకు పెద్ద ఎత్తున దళిత కుటుంబాలు తరలి వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

# ఘనంగా స్వామి వివేకానంద 125 వర్ధంతి వేడుకలు

### మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు 130వ జయంతి ఉత్సవాలు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూలై 4;**

శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 125 వర్ధంతి వేడుకలు, మరియు అల్లూరి సీతారామరాజు 130వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా దిశ కమిటీ మెంబర్ మెట్టు గోవింద రెడ్డి తెలిపారు. మాచర్ల పట్టణంలో ఆర్ అండ్ బంగ్లా ఎదురుగా ఉన్నా స్వామి వివేకానంద విగ్రహం దగ్గర స్వామి వివేకానంద 125 వర్ధంతి వేడుకలు మరియు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు గారి 130 జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు మెట్టు గోవింద రెడ్డి తెలిపారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూజ్యులు, పెద్దలు మాచర్ల మున్సిపల్ కమిషనర్ డి. వేణుబాబు మరియు మాచర్ల మున్సిపల్ మాజీ చైర్మన్ పోలూరి నరసింహ రావు హాజరై ముందుగా అధ్యక్షులు మెట్టు గోవింద రెడ్డితో కలిసి స్వామి వివేకానంద విగ్రహానికి పూలదండ వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ గారు డి. వేణుబాబు గారు మాచర్ల మాజీ మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు గారు మాట్లాడుతూ స్వామి వివేకానంద యొక్క ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించి దేశభక్తి ,సంస్కృత, సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ ఆచరించి ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాలని పిలుపు ఇచ్చారు. కేవలం వారి యొక్క వర్ధంతులు, జయంతులు జరుపుకోవటమే కాకుండా వారు కలలుగన్న నవభారత నిర్మాణానికి నాంది పలకాలని పిలుపునిచ్చారు .శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ గొప్ప త్యాగశీలి, దేశభక్తుడు, ఆధ్యాత్మిక పరిమళాలను ప్రపంచ దేశాలకు వ్యాప్తి చేసిన మాతృమూర్తి స్వామి వివేకానంద యొక్క ఆశయాలను నేటికీ కొన్ని లక్షల మంది యువత ఆచరిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ఆయన నిద్రాణమై ఉన్న భారతీయ ఆత్మను మేల్కొల్పి



ముఖ్యంగా యువతను మేలుకొలిపి భారతదేశం యొక్క దశ దిశను మార్చిన మహోన్నత వ్యక్తిత్వం గల వివేకానంద అందరికీ ఆదర్శమని ,కేవలం ఆధ్యాత్మిక భావాలు కాకుండా సమాజంలోని పేద ప్రజలను గుర్తించి వారికి ఎలాంటి సహాయ సహకారాలు అందించాలో వివరించిన మాతృమూర్తి స్వామి వివేకానంద అని కొనియాడారు. అంతేకాకుండా మన్నెం వీరుడు, విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 125 జయంతి ఉత్సవాలు కూడా ఘనంగా నిర్వహించినట్లు శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందు రెడ్డి తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించి స్వతంత్రాన్ని సంపాదించి పెట్టిన మహోన్నత త్యాగశీలి సీతారామరాజు అని ఆయన కొనియాడారు. 25 సంవత్సరాలు వయసు లోనే బ్రిటిష్ వారికి వెదురు తిరిగి వారు తుపాకులు ఎక్కు పెట్టినప్పుడు నా కాళ్లకు కాదురా కాల్చేది నా గుండెల్లో కాల్చాల్సిందిగా రొమ్ము విరిసి వారి మీదకు తిరగబడిన మాతృమూర్తి సీతారామరాజు అని ,అంతేకాకుండా ఒక సీతారామరాజు చనిపోతే నా శరీరం నుండి వెలువడిన ప్రతి రక్తపు బొట్టు ఒక అల్లూరి సీతారామరాజు ఐ మిమ్మల్ని అందరిని భారతదేశంలో నుండి తరిమి కొడతారని సీతారామరాజు చెప్పిన వచనాలను ఇప్పటికీ ప్రజల హృదయాల్లో గుర్తిండి పోయాయని గోవింద రెడ్డి అన్నారు .ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం ముత్యాల పాపి రెడ్డి, పి.హరిబాబు, నాగ శంకర్ రెడ్డి, రాజారావు, టీచర్స్ నాసర రెడ్డి ,యుటిఎఫ్ సభ్యులు మరియు టి. ఇందిరమ్మ, సుందరమ్మ , ఆర్టీసీ రాయప్ప, సత్యనారాయణ రాజు, శ్రీరామకృష్ణ సేవాసమితి సభ్యులు ,పట్టణ ప్రముఖులు ప్రజలు అందరూ స్వచ్ఛందంగా పాల్గొన్నారు. స్వామి వివేకానంద సేవాశ్రమంలో ఆడంబరంగా స్వామి వివేకానంద



125 వర్ధంతి వేడుకలు మరియు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 130వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. యోగా సభ్యులతో కలిసి మెట్టు గోవింద్ రెడ్డి ముందుగా స్వామి వివేకానంద తిరుపడానికి మరియు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గోవిందరెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద , అల్లూరి సీతారామరాజు కన్న కలలను మనం కొంతమేరకైనా ఆచరించినప్పుడే వాళ్ళ ఆత్మకు శాంతి చేకూరుతుందని కాబట్టి మనందరం ఆ మహానుభావులు కలలు కన్నా నవభారత నిర్మాణానికి నాంది పలకాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద సేవా ఆశ్రమంలోని వృద్ధులు, యోగా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి శుద్ధి కేంద్రాల నిర్వహణ నిరంతరం పర్యవేక్షించాలి,

### మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 4, 2026:**



ఎల్లంపల్లి పరిధిలోని నీటి శుద్ధి కేంద్రాన్ని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శనివారం ఎల్లంపల్లి సెగ్మెంట్ గుడిపేట నీటి శుద్ధి కేంద్రాన్ని ఈఈ (గ్రిడ్ ఎంబీ) కె. మధుసూదన్, హాజీపూర్ తహసీల్దార్ పుష్పలత, డీఈఈ,



ఏఈఈలు అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన త్రాగునీటిని నిరంతరాయంగా అందించేందుకు నీటి శుద్ధి కేంద్రాల నిర్వహణను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, ఫిల్ట్రేషన్, క్లోరినేషన్, నీటి నాణ్యత పరీక్షలు, పంపింగ్ వ్యవస్థ, నిల్వ సామర్థ్యం, విద్యుత్ సరఫరా, నిర్వహణపై అధికారులు సమగ్ర చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్లాంట్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి, యంత్రాల నిర్వహణ, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలు, నీటి నాణ్యత పరీక్షల నిర్వహణపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన త్రాగునీరు అందేలా అన్ని ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వివిధ ఏజెన్సీల ద్వారా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నియామక విధానం, విధుల నిర్వహణ, హాజరు, వేతనాల చెల్లింపు, తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారుఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్లాంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదాతల కడుపు కొడుతున్న గోద్రెజ్?

### టన్నుకు 200 కేజీల కోతతో రైతుల ఆందోళన.

### బుధవారంలోగా సమస్య పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జులై 4 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకా తిరుమల మండలం తిమ్మాపురం ఆయిల్ ఫామ్ కలెక్షన్ సెంటర్ వద్ద గోద్రెజ్ ఫ్యాక్టరీ యాజమాన్యం అనుసరిస్తున్న తీరుపై అన్నదాతలు భగ్గుమన్నారు. తాము కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకపోగా, యాజమాన్యం రకరకాల సాకులు చెబుతూ రైతులకు తీరని అన్యాయం చేస్తోందని రైతులు నిరసన వ్యక్తం చేశారు.రైతులు ఎంతో శ్రమకోర్చి సాగు చేసిన పామాయిల్ గెలలను ఫ్యాక్టరీకి విక్రయించేందుకు కలెక్షన్ సెంటర్‌కు తీసుకువెళ్లారు. అయితే, అక్కడి సిబ్బంది నాణ్యత పేరుతో టన్ను గెలలకు ఏకంగా 100 కేజీల నుంచి 200 కేజీల వరకు కోతలు విధిస్తున్నారని రైతులు ఆరోపించారు. గెలలు పక్వానికి రాలేదని, చెత్త ఉందని, మట్టి అంటుకుందని కారణాలు చెబుతూ గెలలను ఏరువేస్తుండటంతో తాము ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అన్యాయమైన కోతలపై కలెక్షన్ సెంటర్ సిబ్బందిని రైతులు నిలదీశారు. రైతులకు, సిబ్బందికి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఫ్యాక్టరీ యాజమాన్యం నేరుగా వచ్చి సమాధానం







చెప్పాలని రైతులు డిమాండ్ చేశారు. చివరకు సిబ్బంది కలుగజేసుకుని, ఫ్యాక్టరీ యాజమాన్యంతో మాట్లాడి, బుధవారం రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఒకవేళ బుధవారం కూడా సమస్య పరిష్కారం కాకపోతే, మండలంలోని అన్ని కలెక్షన్ సెంటర్లలోని రైతులందరినీ ఐక్యం చేసి, పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని సిబ్బందిని రైతులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పామాయిల్ రైతులు ఆచంట సోమయ్య, ఘంటా చంద్రశేఖర్, పెచ్చెట్టి ప్రసాద్, కొప్పుల నారాయణ, గంటా బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ భారతదేశ ఇంధన భద్రతలో సింగరేణి కీలక పాత్ర పోషించాలి

- 10--15 ఏళ్ల దీర్ఘకాలిక కార్యాచరణతో ముందుకు సాగాలి
- సంస్థ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తాం
- సింగరేణి వాస్తవ పరిస్థితులను కార్మికులకు పారదర్శకంగా వివరించాలి
- భవిష్యత్ సవాళ్లు, సంస్కరణల కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలి
- రానున్న బొగ్గు గనుల వేలంలో సింగరేణి చురుకుగా పాల్గొని
- కొత్త బ్లాక్లు సాధించాలి
- కోల్ గ్యాసిఫికేషన్ రంగంలోనూ సింగరేణి అడుగులు వేయాలి
- ఉత్పత్తి పెంపుదలతో పాటు సంస్థ దీర్ఘకాలిక వృద్ధిపై దృష్టి సారించాలి
- హైదరాబాద్ సింగరేణి భవన్ లో సింగరేణిపై ప్రత్యేక సమీక్షలో కేంద్ర బొగ్గు,
- గనుల శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి

దక్షిణ భారతదేశంలో ఏకైక ప్రధాన బొగ్గు ఉత్పత్తి సంస్థగా ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ రానున్న రోజుల్లో తన సేవలను మరింత విస్తృత పరచాలని,
కొత్త గనులు సాధించి పెరుగుతున్న దేశ ఇంధన అవసరాలకు తోడ్పాటును అందించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్లోని సింగరేణి భవన్లో ఆయన సింగరేణి సంస్థ పనితీరు, భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన సింగరేణి గనుల ఉత్పత్తి, రవాణా, ఓవర్ బారదేన తొలగింపునకు సంబంధించిన వివరాలను కొత్త గనులు వాటి ఉత్పత్తి వివరాలు, అనుమతుల స్థితిగతులపై గనుల వారీగా కూలంకశంగా సమీక్షించారు. సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి పెంచడం కోసం అవసరమైన కొత్త బ్లాక్ల ను బొగ్గు శాఖ నిర్వహించే వేలం పాటలో పాల్గొని సాధించాలని సూచించారు.




దేశంలో విద్యుత్ అవసరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో రానున్న 10 నుంచి 15 సంవత్సరాలకు అనుగుణంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. దేశ ఇంధన రంగంలో ఇంకా సుదీర్ఘ కాలం బొగ్గు కీలక పాత్ర పోషించనున్నదని కనుక బొగ్గు ఉత్పత్తిని గణనీయంగా పెంచడంపై దృష్టి సారించాలని, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గిస్తూ, పని సామర్థ్యాన్ని మరింతగా పెంచే చర్యలు చేపట్టాలని సూచించారు. సంస్థ వాణిజ్యపరమైన విజయాలకే పరిమితం కాకుండా దేశ భవిష్యత్ ఇంధన అవసరాలను దృష్టిలో ఉంచుకుని దీర్ఘకాలిక వ్యూహాలతో ముందుకు సాగాలని ఆయన సూచించారు.
నేటి పోటీ మార్కెట్ లో ప్రభుత్వ సంస్థలు నిలబడాలంటే నాణ్యతా ప్రమాణాలు పెంచుకోవడంతోపాటు ప్రతీ ఒక్కరూ అంకిత భావంతో పనిచేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కనుక కార్మికులకు సంస్థ స్థితిగతులపైన సరైన అవగాహన కలిగించడానికి కృషి చేయాలన్నారు. కంపెనీ అభివృద్ధికి, సంస్కరణల అమలుకు ఒక ప్రత్యేక కమిటీని నియమించుకోవాలన్నారు. సమష్టిగా సింగరేణి అభివృద్ధిలో పాలుపంచుకోవాలని. సంస్థ అభివృద్ధికి తాము పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

### బొగ్గు గ్యాసిఫికేషన్పై దృష్టి సారించాలి

దేశంలో కోల్ గ్యాసిఫికేషన్కు విస్తృత అవకాశాలు ఉన్నాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి పేర్కొన్నారు. దక్షిణ భారత దేశంలో ఉన్న ఏకైన ప్రభుత్వ రంగ బొగ్గు సంస్థగా ప్రారంభ దశలో చిన్న స్థాయిలో అయినా కోల్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టు చేపట్టడంపై దృష్టి సారించాలని సూచించారు.
ముఖ్యంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న ఫెర్టిలైజర్స్ తదితర పరిశ్రమలను దృష్టిలో ఉంచుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవటానికి కోల్ గ్యాసిఫికేషన్ కు పూనుకోవాలన్నారు.
ఎల్నినో ప్రభావానికి ముందస్తు ప్రణాళిక అవసరం
ప్రపంచ వ్యాప్తంగా మరియు భారత దేశంలో ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉండనున్న నేపథ్యంలో వ్యవసాయ, ఇతర పారిశ్రామిక రంగాల్లో విద్యుత్ వినియోగం తీవ్రంగా పెరిగే అవకాశం ఉన్నందున విద్యుత్ ఉత్పాదనకు తగినంత బొగ్గు అందించడానికి కోలిండియా తోపాటు సింగరేణి కూడా సంసిద్ధంగా ఉండాలని జి.కిషన్ రెడ్డి పేర్కొన్నారు. రానున్న రోజుల్లో విద్యుత్ అవసరాలు పెరగనున్న నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తి, సరఫరా వ్యవస్థలను ముందుగానే బలోపేతం చేసి విద్యుత్ ఉత్పత్తికి నిరంతర ఇంధన సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. బొగ్గు ఉత్పత్తి పెంపుకు అనుగుణంగా రవాణా వ్యవస్థను కూడా బలోపేతం చేయాలని మంత్రి ఆదేశించారు. రవాణా కాంట్రాక్టులను అత్యంత వేగంగా ఖరారు చేసి అమలు చేయడం ద్వారా అదనపు ఉత్పత్తి సకాలంలో వినియోగదారులకు చేరేలా చూడాలని సూచించారు.

### ఉద్యోగులే సంస్థ బలం

సింగరేణి అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకమని మంత్రి పేర్కొన్నారు. సంస్థ భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికల్లో ఉద్యోగులను భాగస్వాములుగా చేసుకుని వారి విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని సూచించారు. ప్రతీ ఉద్యోగి సంస్థ విజయాన్ని తన విజయంగా భావించేలా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని అన్నారు.
ఈ సమావేశంలో సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి సమావేశానికి ఆహ్వానం పలుకుతూ సింగరేణి లో బొగ్గు ఉత్పత్తి, రవాణా, ప్రస్తుత సవాళ్లను వివరించారు. కొత్త ప్రాజెక్టులను ప్రారంభించడంలో ఎదురవుతున్న పలు సవాళ్లను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా సింగరేణికి సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్ప్రైజెస్ స్టేటస్ తొలగించడం వల్ల అటవీ భూ సేకరణ విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ అంశంపై అతి త్వరలోనే సానుకూల నిర్ణయం వచ్చేలా చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు గనిలో ఉత్పత్తి అవుతున్న బొగ్గు రవాణా విషయంలో ఉన్న సమస్యలను తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడతామని ఆయన హామీ ఇచ్చారు.
సమావేశంలో కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్, సంయుక్త కార్యదర్శి సంజీవ్ కుమార్ కస్సి, కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ప్రైవేట్ సెక్రటరీ పంకజ్ జైన్, బొగ్గు శాఖ సలహాదారులు వీరా రెడ్డి, సింగరేణి డైరెక్టర్లు ఎల్ వి సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, గౌతమ్ పోట్రు, ఎం.తిరుమలరావు, ఈడీ(కోల్ మూవ్మెంట్) బి.వెంకన్న, జీఎం(కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.
-చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్

# ‘చిల్లర’ కష్టాలకు చెక్.. రాకెట్ వేగంతో ఆర్టీసీ డిజిటల్ ప్రయాణం

- రోజుకు 2 వేల నుంచి.. నేడు 2.5 కోట్ల మైలురాయికి చేరిన యూపీఐ ఆదాయం.
- గత 11 నెలల్లోనే 42.75 కోట్ల డిజిటల్ టికెట్ల జారీ
- సంస్థ ఖాతాలో చేరిన 505.95 కోట్ల నగదు
- యూపీఐ లావాదేవీల్లో ఏకంగా 1265.99 శాతం వృద్ధి.

ఒకప్పుడు ఆర్టీసీ బస్సు ఎక్కాలంటే జేబులో ‘చిల్లర’ ఉందో లేదో చూసుకోవడం ప్రయాణికులకు ఒక పెద్ద తలనొప్పిగా ఉండేది. కండక్టర్కు, ప్రయాణికుడికి మధ్య జరిగే చిన్నపాటి వాదనలు, చిల్లర సమస్యలు నిత్యకృత్యం. కానీ, ఇప్పుడు ఆ కాలం చెల్లిపోయింది! జేబులో ఒక్క రూపాయి నగదు లేకపోయినా, చేతిలో స్మార్ట్ఫోన్ ఉంటే చాలు.. నిశ్చింతగా బస్సెక్కి ప్రయాణించవచ్చనే ధీమా ప్రయాణికుల్లో పెరిగింది. టీజీఎస్ఆర్టీసీ (౧+ూ=ఙ) ప్రవేశపెట్టిన డిజిటల్ చెల్లింపుల (ఖూ×) విధానం సంస్థ చరిత్రలోనే ఒక సరికొత్త విప్లవానికి తెరలేపింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ విధానానికి ప్రయాణికుల నుంచి ఊహించని స్థాయిలో అద్భుతమైన స్పందన లభిస్తోంది.
సాధారణ ప్రారంభం.. అసాధారణ రికార్డు!
ప్రారంభంలో కేవలం రోజుకు రెండు వేల రూపాయల లావాదేవీలతో చాలా సాధారణంగా మొదలైన ఈ డిజిటల్ ప్రయాణం, నేడు ఊహించని రికార్డులను సృష్టిస్తోంది. ప్రస్తుతం రోజువారీ యూపీఐ చెల్లింపులు ఏకంగా రూ. 2.5 కోట్ల మైలురాయిని దాటడం విశేషం. సాంకేతికతను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, ప్రయాణికులను డిజిటల్ వైపు మళ్లించడంలో టీజీఎస్ఆర్టీసీ సాధించిన ఈ విజయం ఇప్పుడు రవాణా రంగంలో ఒక మోడల్గా నిలిచింది. గత 11 నెలల స్వల్ప కాలంలోనే సంస్థ రికార్డు స్థాయిలో 42.75 కోట్ల డిజిటల్ టికెట్లను జారీ చేసి, రూ. 505.95 కోట్ల భారీ యూపీఐ ఆదాయాన్ని తన ఖాతాలో వేసుకుంది.

### రాకెట్ వేగంతో దూసుకెళ్లిన వృద్ధిరేటు:

గణాంకాలను పరిశీలిస్తే ఆర్టీసీలో డిజిటల్ ట్రాన్స్ఫార్మేషన్ ఎంత వేగంగా జరిగిందో అర్థమవుతుంది.టికెట్ల వృద్ధి: మార్చి 2025లో కేవలం 5.25 శ్రీునెష్ర లక్షలుగా ఉన్న డిజిటల్ టికెట్ల సంఖ్య, జూన్ 2026 నాటికి ఏకంగా 64.17 లక్షలకు చేరింది. ఇది సుమారు 1122.29 శాతం అద్భుతమైన వృద్ధి.ఆదాయ వృద్ధి: యూపీఐ చెల్లింపులు ప్రారంభమైన తొలి నెలలో (మార్చి 2025) ఆదాయం కేవలం రూ. 5.41 కోట్లుగా నమోదు కాగా, జనవరి 2026 నాటికి అది ఏకంగా రూ. 73.90 కోట్లకు చేరి, 1265.99 శాతం మెరుపు వృద్ధిని కనబరిచింది. కేవలం 11 నెలల కాలంలోనే టికెట్ల సంఖ్య సుమారు 11 రెట్లు, ఆదాయం సుమారు 13 రెట్లు పెరగడం గమనార్హం.

### పారదర్శకత.. భద్రత.. సంతోషం!

మొబైల్ యాప్లు, కండక్టర్ల వద్ద ఉన్న క్యూఆర్ కోడ్ (ఄు= జశీఎవ) స్కానింగ్లపై ప్రయాణికుల్లో నమ్మకం రోజురోజుకూ పెరుగుతోంది. దీంతో టికెట్ కౌంటర్ల వద్ద నగదు వినియోగం క్రమంగా తగ్గుతూ వస్తోంది. ఈ డిజిటల్ మార్పు అనేది కేవలం ఒక సాంకేతిక సౌకర్యం మాత్రమే కాదు.. అది సంస్థ ఆదాయానికి పూర్తి భద్రతను, పారదర్శకతను ఇస్తోందని అధికారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రతీ రూపాయి నేరుగా బ్యాంక్ ఖాతాకే చేరుతుండటంతో లీకేజీలకు తావు లేకుండా పోయింది. అటు ప్రయాణికులకు సమయం కలసిరావడంతో పాటు, ఇటు కండక్టర్లకు కూడా చిల్లర వెతుక్కునే తలనొప్పి తప్పి విధులు నిర్వహించడం సులువైంది.

### "డిజిటల్ సక్సెస్ మోడల్ గా ఆర్టీసీ"

“ఆర్టీసీలో డిజిటలైజేషన్ అనేది ఒక్కరోజులో వచ్చిన మార్పు కాదు. ప్రయాణికుల అవసరాలను, ఇబ్బందులను నిరంతరం అర్థం చేసుకుంటూ దశలవారీగా ప్రవేశపెట్టిన నిరంతర ప్రక్రియ ఇది. రోజుకు కేవలం రెండు వేల రూపాయలతో మొదలైన ప్రయాణం, నేడు రూ. 2.5 కోట్ల సంఖ్యకు చేరడం ప్రయాణికులు మాపై ఉంచిన నమ్మకానికి నిదర్శనం. యూపీఐ ద్వారా వేగవంతమైన లావాదేవీలు, చిల్లర సమస్యల తొలగింపు, పారదర్శకత.. ఇవన్నీ కలిసి ఆర్టీసీని ఒక విజయవంతమైన డిజిటల్ మోడల్గా నిలిపాయి. రానున్న రోజుల్లో మరింత స్మార్ట్, వంద శాతం ‘క్యాష్ లెస్’ ప్రయాణమే మా లక్ష్యం. ప్రయాణికులు ఈ సదుపాయాన్ని మరింతగా సద్వినియోగం చేసుకోవాలి.”
--- రాజశేఖర్, ఈడీ (జుఱ), టీజీఎస్ఆర్టీసీ.మొత్తం మీద ప్రయాణికుల సమయం ఆదా అవ్వడం, సురక్షితమైన లావాదేవీలు జరగడంతో రానున్న రోజుల్లో వంద శాతం ‘క్యాష్ లెస్ ఆర్టీసీ’ దిశగా అడుగులు వేగంగా పడుతున్నాయి. సాంకేతికతతో ప్రయాణికులకు మరింత చేరువవుతూ టీజీఎస్ఆర్టీసీ సరికొత్త రికార్డుల బాట పట్టింది.

# కూకట్పల్లి సెక్షన్లో కమర్షియల్ కార్యకలాపాలను పరిశీలించిన టీజీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ చిలుకమారి చక్రపాణి

టీజీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ (కమర్షియల్, హెచ్ఆర్డీ, ఐఆర్ ద మెడికల్, డీపీఈ ద అసెస్మెంట్స్) చిలుకమారి చక్రపాణి మేడ్చల్ సర్కిల్ పరిధిలోని కూకట్పల్లి డివిజన్, కూకట్పల్లి సెక్షన్ కార్యాలయాన్ని సందర్శించి కమర్షియల్ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా డీఈ కూకట్పల్లి, ఏఈ కూకట్పల్లి సంబంధిత సిబ్బందితో కలిసి ఫీల్డ్ స్థాయిలో జరుగుతున్న పనులను పరిశీలించారు.
స్పాట్ బిల్లింగ్ ప్రక్రియతో పాటు డీటీఆర్ (ఋ=) స్ట్రక్చర్ కోడ్లకు వినియోగదారుల సర్వీసుల మ్యాపింగ్, వినియోగదారుల మొబైల్ నంబర్ల నమోదు, ధృవీకరణ నవీకరణ కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు.
అలాగే ఫీల్డ్ సిబ్బందితో కలిసి పలు డీటీఆర్లను సందర్శించిన డైరెక్టర్ , స్ట్రక్చర్ కోడ్ ఆధారంగా వినియోగదారుల సేవల మ్యాపింగ్ విధానం, బిల్లింగ్ సమయంలో డేటా నమోదు ప్రక్రియ, ఫీల్డ్ స్థాయిలో ఎదురవుతున్న సమస్యలు మరియు వాటి పరిష్కార మార్గాలపై అధికారులతో చర్చించారు.
డీటీఆర్ స్థాయిలో వినియోగదారుల సేవల ఖచ్చితమైన మ్యాపింగ్ ద్వారా విద్యుత్ పంపిణీ వ్యవస్థపై సమగ్ర సమాచారం అందుబాటులోకి వస్తుందని, దీని ద్వారా లోపాలను వేగంగా గుర్తించడం, విద్యుత్ అంతరాయాల




విశ్లేషణ, సాంకేతిక వాణిజ్య నష్టాల నియంత్రణ, వినియోగదారులకు మెరుగైన సేవల అందజేతకు దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యక్రమాన్ని నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేసి, నమోదు చేస్తున్న డేటా ఖచ్చితత్వాన్ని నిర్ధారించాలని సంబంధిత అధికారులకు డైరెక్టర్ సూచించారు.
ఈ తనిఖీలో డీఈ కూకట్పల్లి, డీఈ ,ఏఈ కూకట్పల్లి, కమర్షియల్ సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చిన్న వెంకన్న నిత్యాన్నదానానికి విరాళం.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 4 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి శనివారం హైదరాబాదు వాస్తవ్యులు వెంకట లక్ష్మి సుభద్ర కుటుంబ సభ్యులు రూ.1,11,111/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం సూపరెన్టెంట్ ఐ వి రామారావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

## జీవితం అమూల్యమైనది - ఆశయంతో ముందుకు సాగండి

**ఐసిడిఎస్ రవికుమార్**

**లక్కీరెడ్డిపల్లె , జులై 04.**



లక్కీరెడ్డిపల్లె మండలం జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ నందు శనివారం నాడు స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ, ఆధ్వర్యంలో “ప్రెవేన్షన్ అఫ్ సూసైడ్ పై అవగాహనా కార్యక్రమం నిరహించడం జరిగింది “ ఈ సందర్భంగా రక్షణ అధికారి వెంకట రవి కుమార్ మాట్లాడుతూ జీవితం అమూల్యమైనది అని ఆశయం తో ముందుకు సాగాలి అని పిలుపునిచ్చారు ఆత్మహత్య లు సమస్యల పరిష్కారం కాదు అని తెలియజేసారు జీవితం చాలా విలువ అయినది అని చిన్న వయస్సు లో ఆత్మహత్య లు మంచివి కాదు అని ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుంది అని వాటిపై పిల్లలు అవగాహనా కలిగి ఉండాలి అని ఏది మంచి ఏది చెడు అని తల్లితండ్రులు తో కలిసి చేర్చించుకోవాలి అని తెలిపారు మగవారి నెంబర్ =14416కు మహిళలు నెంబర్ 181 కు, పిల్లలు హెల్ప్ నెంబర్ 1098 మీ సమస్యలను చెప్పి పరిష్కారం కోరాలని చెప్పారు అలాగే మిషన్ వాసల్య పైన అవగానా కలిపించారు మన చుట్టు గారిగే సంఘటనలా పై అవగాహనా కలిగి ఉండాలి అని తెలిపారు .ఈ కార్యక్రమంలో రక్షణ అధికారి వెంకట రవి కుమార్ ,స్కూల్ ప్రిన్సిపాల్ మోహిదిన్ ఖాన్, శ్రీ దేవి పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మాచర్లలో వెలిదండి బాలశంకర్ ఆధ్వర్యంలో..

**ఘనంగా జరిగిన స్వర్గీయ వంగవీటి మోహన రంగా 79వ జయంతి వేడుకలు**

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూలై 4;**



పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా 79 వ జయంతి వేడుకలను వెండిదండి శంకర్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. వంగవీటి మోహన్ రంగా విగ్రహానికి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రబోతుల శ్రీను, పాశం అర్జున్ రావు, నక్షత్రపు చెన్నకేశవరావు, ఆకుల శ్రీనివాసరావు, జక్కా నరసింహారావు, ఎర్రబోతుల చిన్న శీను, మాదాసు ప్రసాద్, పాశం నాగరాజు, బొమ్మి శెట్టి శ్రీనివాసరావు, కొప్పుల, నక్షత్రపు శేఖర్, కొప్పుల గోపి పలువురు కాపు నాయకులు, రంగా అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల లో అన్నా అక్క మెంటార్షిప్ కృత్రిమ మేధస్సు పై అవగాహన కార్యక్రమం,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 4:**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్న అక్క మెంటార్ షిప్ కార్యక్రమం కృత్రిమ మేధస్సు పై అవగాహన సదస్సును కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డా. ఎస్. నరేందర్ రెడ్డి , అధ్యక్షతన శనివారం రోజున ఏర్పాటు చేయడం జరిగింది.





ఈ కార్యక్రమంలో డాక్టర్ కె. నటరాజన్ మాస్టర్ ట్రైనర్,( హైదరాబాద్ జేఎన్టీయూ) ఏ. ఐ, పైన నిశితమైన వివరణను తెలియజేస్తూ విద్యార్థులందరూ వివిధ రంగాల్లో ఉపయోగిస్తున్న కృత్రిమ మేధస్సును అందిపుచ్చుకొని నేర్చుకున్న జ్ఞానాన్ని సమీప ప్రభుత్వ స్కూళ్లలోని విద్యార్థులకు తెలుపుతూ ఏఐ పైన సరియైన జ్ఞానాన్ని పొందాలని మరియు విద్యార్థుల సంశయాలను నివృత్తి చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్లు డా. ఎం. కుమారస్వామి, ఎం,డి, రసూల్, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొనడం జరిగింది.

# బెతెల్ మెరుపులు..

# ఇంగ్లాండ్ విజయం



మాంచెస్టర్: ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా భారత్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్ (×చీణ జం జుచీ+)లో ఇంగ్లాండ్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్‌ఇండియా 7 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది. ఈ టార్గెట్‌ని ఇంగ్లాండ్ ఆరు బంతులు మిగిలుండగానే 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. లక్ష్యఛేదనలో ఇంగ్లాండ్‌కు శుభారంభం లభించలేదు. అర్ష్‌దీప్ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే ఓపెనర్లు ఫిల్ సాల్ట్, బట్లర్ డకౌటయ్యారు.

ఈ క్రమంలో క్రీజులోకి వచ్చిన జాకబ్ బెతెల్ (76లి; 46 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సులు) కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టును విజయతీరాలకు చేర్చాడు. హ్యారీ బ్రూక్ (39; 15 బంతుల్లో 4 ఫోర్లు ,3 సిక్సులు) క్రీజులో ఉన్నంతసేపు మెరుపులు మెరిపించాడు. టామ్ బాంటన్ (39; 32 బంతుల్లో) రాణించాడు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ మూడు వికెట్లు, హర్షిత్ రాణా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి తలో వికెట్ తీశారు. మూడో టీ20 జులై 7న నాటింగ్‌హామ్‌లో జరగనుంది.

భారత బ్యాటర్లలో ఇషాన్ కిషన్ (49; 40 బంతుల్లో 6 ఫోర్లు) టాప్ స్కోరర్. అభిషేక్ శర్మ (43; 24 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడాడు. శ్రేయస్ అయ్యర్ (37), తిలక్ వర్మ (24లి) రాణించారు. ఈ మ్యాచ్‌తో అరంగేట్రం చేసిన యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ (14) పరుగులు చేశాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో సామ్ కరన్ మూడు వికెట్లు, జోఫ్రా ఆర్చర్, విల్ జాక్స్, లియామ్ డాసన్‌లు తలో వికెట్ తీశారు. తొలి టీ20 మ్యాచ్ వర్షార్పణమైన విషయం తెలిసిందే.

## వైభవ్ సూర్యవంశీ అరంగేట్రం..

## సచిన్ రికార్డు బ్రేక్



ఇంటర్నెట్ డెస్క్: భారత క్రికెట్‌లో వైభవ్ సూర్యవంశీ సరికొత్త చరిత్రను లిఖించాడు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న రెండో టీ20లో వైభవ్ అరంగేట్రం చేశాడు. దీంతో కేవలం 15 ఏళ్ల 99 రోజుల వయసులోనే టీమ్‌ఇండియా తరఫున అరంగేట్రం చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఇంతకుముందు సచిన్ పేరిట ఉన్న ఈ రికార్డును వైభవ్ బద్దలు కొట్టాడు. సచిన్ 16 ఏళ్ల 205 రోజుల వయసులో టీమ్‌ఇండియా తరఫున అంతర్జాతీయ మ్యాచ్ ఆడగా.. ఇప్పుడు వైభవ్ కేవలం పదిహేనేళ్లకే అడుగు పెట్టడం విశేషం.

## మూడో రోజు ముగిసిన ఆట..

## ఇండియా ఎ 541/8



గాలె: శ్రీలంక-ఎ, ఇండియా ఎ మధ్య జరుగుతున్న రెండో అనధికార టెస్టులో మూడో రోజు ఆట ముగిసింది. తొలి ఇన్నింగ్స్‌లో 247/1తో శనివారం ఆటను కొనసాగించిన భారత జట్టు ఆట ముగిసే సమయానికి 8 వికెట్ల నష్టానికి 541 పరుగులు చేసింది. దేవ్‌దత్ పడిక్కల్ (94; 152 బంతుల్లో 11ఐ4) సెంచరీ మిస్ చేసుకున్నాడు. పడిక్కల్ శుక్రవారం తాను ఎదుర్కొన్న తొలి బంతికే వెనుదిరిగాడు. 104 పరుగుల వ్యక్తిగత స్కోరుతో ఇన్నింగ్స్‌ను కొనసాగించిన ఓపెనర్ సాయి సుదర్శన్ (168; 267 బంతుల్లో 22 ఫోర్లు) భారత్ ఆధిక్యంలోకి వెళ్లిన కాసేపటికే పెవిలియన్ చేరాడు. రుతురాజ్ గైక్వాడ్ (13) రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. ధ్రువ్ జురెల్ (53; 88 బంతుల్లో), సారాంశ్ జైన్ (68లి; 137 బంతుల్లో) అర్ధ శతకాలు

## 10న విడుదలవుతున్న లెనిన్

## నేడు తిరుపతిలో ప్రీ రిలీజ్ ఈవెంట్

అక్కినేని అఖిల్ హీరోగా, అందాల తార భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటించిన చిత్రం 'లెనిన్'. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా జూలై 10న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. అఖిల్ కెరీర్‌లో ఎంతో కీలకంగా భావిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో చిత్రబృందం ప్రచార కార్యక్రమాలలో మరింత వేగవంతం చేసింది. ఇప్పటికే విడుదలైన 'లెనిన్' ట్రైలర్ కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. ముఖ్యంగా యాక్షన్, ఎమోషన్స్, నాగార్జున వాయిస్ ఓవర్‌తో రూపొందిన ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచింది. తాజాగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ తేదీ, వేదికను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. జూలై 5న తిరుపతిలోని నెహ్రూ మున్సిపల్ గ్రౌండ్స్‌లో





## ప్యారడైజ్ మూవీపై నాని ఫోకస్

## కొత్త చిత్రాలకు డేట్లు కుదరక నో

నేచురల్ స్టార్ నాని హీరోగా, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ ది ప్యారడైజ్ పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. 'దసరా' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వస్తున్న రెండో చిత్రం కావడంతో ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఎస్‌ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత సుధాకర్ చెరుకూరి భారీ బ్జడెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో నాని 'జడల్' అనే పూర్తి స్థాయి మాస్ పాత్రలో కనిపించనున్నారు. ఆయనకు జోడీగా కయాదు లోహర్

'సుబ్బలక్ష్మి' పాత్రలో నటిస్తోంది. విలక్షణ నటుడు మోహన్ బాబు ప్రధాన ప్రతినాయకుడిగా కనిపించనుండగా, సోనాలి కులకర్ణి, రాఘవ్ జుయల్, సంపూర్ణేశ్ బాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, జీకే విష్ణు సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మొదట ఈ సినిమాను ఆగస్టు 21న విడుదల చేయాలని భావించినప్పటికీ, నిర్మాణ పనులు ఆలస్యం కావడంతో విడుదల తేదీ సెప్టెంబర్ 25కు మారే అవకాశాలు ఉన్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ది ప్యారడైజ్‌పై పూర్తి దృష్టి పెట్టిన



నాని, ఇతర సినిమాలను తాత్కాలికంగా పక్కన పెట్టినట్లు తెలుస్తోంది. షూటింగ్ ఆలస్యం కావడం వల్ల ఆయన రెండు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులను వదులుకోవాల్సి వచ్చినట్లు సమాచారం. మొదటిది, 'హాయ్ నాన్న' దర్శకుడు శౌర్యువ్ సిద్ధం చేసిన కొత్త సినిమా. కథ నచ్చినా డేట్స్ అందుబాటులో లేకపోవడంతో, ఆ ప్రాజెక్ట్‌ను వేరే హీరోతో ముందుకు తీసుకెళ్లాలని నాని సూచించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆ కథ విజయ్ దేవరకొండ వద్దకు వెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది. ఇక రెండోది, 'జై భీమ్' దర్శకుడు టీజే జ్ఞానవేల్ రూపొందించాలనుకున్న చిత్రం. కథపై నానికి మంచి అభిప్రాయం ఉన్నప్పటికీ, డేట్స్ సర్దుబాటు కాకపోవడంతో ఈ కాంబినేషన్ కార్యరూపం దాల్చలేదని తెలుస్తోంది. ప్రస్తుతం జ్ఞానవేల్ హీరో సూర్యతో తన తదుపరి చిత్రాన్ని రూపొందిస్తున్నారు. 'ది ప్యారడైజ్' పూర్తయిన తర్వాత దర్శకుడు సుజీత్‌తో కలిసి 'బ్లడీ రోమియో' అనే సినిమా చేయాలని నాని భావిస్తున్నట్లు ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. అయితే సుజీత్ ప్రస్తుతం పవన్ కళ్యాణ్‌తో 'ఓజీ-2' ప్రాజెక్ట్‌పైనా దృష్టి పెట్టడంతో, నాని-సుజీత్ సినిమా ఎప్పుడు ప్రారంభమవుతుందన్నది ఆసక్తికరంగా మారింది.నిర్మాతపై అదనపు ఆర్థిక భారం పడకుండా ఉండాలనే ఉద్దేశంతో నాని తన తదుపరి కమిట్‌మెంట్లను వాయిదా వేసి, 'ది ప్యారడైజ్'ను పూర్తి చేయడంపైనే పూర్తి దృష్టి సారించినట్లు సమాచారం.




## శరవేగంగా ప్రభాస్ స్పిరిట్ షూటింగ్

## నగర శివారులో జెట్ స్పీడ్‌తో చిత్రీకరణ

రెబల్ స్టార్ ప్రభాస్, సెన్సేషనల్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'స్పిరిట్' షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. భారీ అంచనాల మధ్య రూపొందుతున్న ఈ చిత్రానికి సంబంధించిన తాజా అప్‌డేట్ అభిమానుల్లో మరింత ఆసక్తిని పెంచుతోంది. ప్రస్తుతం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ జెట్ స్పీడ్‌లో సాగుతుండగా.. చిత్ర బృందం ఎలాంటి విరామం లేకుండా వరుస షెడ్యూళ్లతో దూసుకెళుతోంది. స్పిరిట్ షూటింగ్‌లో ఇప్పటికే దాదాపు 70 శాతం పూర్తయినట్లు, కేవలం 30 శాతం చిత్రీకరణ మాత్రమే మిగిలి ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా కోసం ప్రభాస్ కూడా పూర్తిస్థాయిలో సమయం కేటాయిస్తూ.. ప్రతి యాక్షన్ సన్నివేశాన్ని డూప్ లేకుండా స్వయంగా చేస్తున్నారని సమాచారం. యాక్షన్ సీక్వెన్స్‌లలో ప్రభాస్ అంకితభావం చిత్ర యూనిట్‌ను కూడా ఆకట్టుకుంటోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇక దర్శకుడు సందీప్ రెడ్డి వంగా పనితీరు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రీ-ప్రొడక్షన్ దశలోనే ప్రతి సన్నివేశాన్ని, షూటింగ్ షెడ్యూల్‌ను పక్కాగా సిద్ధం చేసుకునే ఆయన.. సెట్స్‌పైకి వెళ్లిన తర్వాత మాత్రం శరవేగంగా చిత్రీకరణ పూర్తి చేసే దర్శకుడిగా పేరొందాడు. 'స్పిరిట్' విషయంలోనూ అదే వ్యూహాన్ని అమలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ముందస్తు ప్రణాళిక కారణంగానే షూటింగ్ ఎలాంటి ఆటంకాలు లేకుండా వేగంగా కొనసాగుతోందని సమాచారం.

## జై కురుమ జై జై కురుమ రాంపల్లి శ్రీశ్రీ బీరప్ప స్వామి కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి ప్రోగ్రాం




**కీసర మండల్, మేడ్చల్ జిల్లా,**
**జనసముద్రం న్యూస్. రిపోర్టర్ ఎస్. బాలకృష్ణ రెడ్డీ :**
మన రాంపల్లి బస్ స్టాప్ దగ్గర కుల బంధువుల సమక్షంలో ఈ ప్రోగ్రాం సహకరించిన కుల పెద్దలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాము కురుమ సంఘం అధ్యక్షులు పొట్ట విగ్నేశ్వర్ ఉపాధ్యక్షులు అరిగే రజనీకాంత్ ప్రధాన కార్యదర్శ పొట్ట మహేష్ అలాగే జీఎంపిఎస్ అధ్యక్షులు చీర గోపాల్ ఉపాధ్యక్షులు రేగు కృష్ణ సంయుక్త కార్యదర్శి అరిగేప్రకాష్ కుల పెద్దలు పెద్ద కురుమ చీర సాయిలు జిల్లా నాయకులు చీర శ్రీశైలం పొట్ట శ్రీశైలం చీర ఆంజనేయులు దొడ్డి బాల నరసింహ చిందం నర్సింగ్ చీర శంకర్ చీర గణేష్ చీర శివ దొబ్బల మల్లేష్ దొడ్డి వెంకటేష్ ఏమ్మా నాగేష్ బాల బోయిన నరేష్ కొంఢ్ర ఐలయ్య ఈ ప్రోగ్రాం లో కుల బంధువులందరూ పాల్గొన్నారు.

## చిర్యాల్ డబుల్ బెడ్రూమ్ కాలనీ లో కోతుల వీరంగం

**కీసర డివిజన్ 1,మడ్చల్ జిల్లా,**
**జనసముద్రం న్యూస్. రిపోర్టర్ ఎస్. బాలకృష్ణ రెడ్డీ :**
చిర్యాల్ లోని డబుల్ బెడ్రూమ్ కాలనీ లో కోతుల బెడద రోజురోజుకు పెరుగుతుంది. 50కి పైగా కోతుల గుంపు ఇళ్లలోకి చొరబడి ఆహారపదార్థాలు ఎత్తుకెళ్లడంతో పాటు చిన్నారులు మహిళలపై దాడులకు పాల్పడుతున్నాయని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
ఆరేసిన బట్టలు చింపేయడం, వాటర్ ట్యాంకుల మూతలు తీసి కలుషితం చేయడం తరుచు జరుగుతున్నాయానితెలిపారు.



అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని తెలిపారు.

## సీఎం రేవంత్ కృతజ్ఞత సభకు తరలిన నాయకులు


### జెండా ఊపి కాన్వాయ్ ను ప్రారంభించిన మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు




**జనసముద్రం పతినిధి పి శ్రీనివాస్. ఆమనగల్లు**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహా విజయోత్సవ కృతజ్ఞత సభకు ఆమనగల్లు మున్సిపాలిటీ నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వస్పుల మానయ్య లు జెండా ఊపి వాహనాల ర్యాలీని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల మద్దతుగా ఈ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, ఆదివాసి రాష్ట్ర నాయకులు కృష్ణ నాయక్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్, నాయకులు అబ్దుల్ అలీమ్, శేఖర్ గౌడ్, రాగ్య నాయక్, సురేష్ నాయక్, శ్రీను నాయక్, నాజర్, దేవరశెట్టి మహేష్, గోపాల్, నిరంజన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనేతరులందరికీ మేమేమి వ్యతిరేకం కాదు: ఆదివాసీపార్టీ, ఆదివాసీ జెఏసి

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూలై 4**
అల్లూరి జిల్లా గిరిజనేతరులందరికీ మేమేమి వ్యతిరేకం కాదని భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మరియు ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు స్పష్టం చేసారు. అల్లూరి సీతరామరాజు జయంతిని పురష్కరించుకొని రాజబాబు మాట్లాడుతూ గిరిజనేతరులందరూ మాకు శత్రువులు కాదని, భారత రాజ్యాంగంలో ఆదివాసీలకు పొందుపర్చిన 5,6 వ షెడ్యూల్స్ లో ఉన్న నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న గిరిజనేతరులు మాత్రమే మాకు శత్రువులు. ఈ దేశంలో సామాన్యుల నుండి ప్రధాని,రాష్ట్రపతి వరకు భారత రాజ్యాంగంలో ఉన్న నిబంధనలకు, నియమాలకు కట్టుబడి



ఉండాల్సిందే కదా,భారత రాజ్యాంగం అమలైనా రోజు నుండే ఆదివాసీల కోసం అదే భారత రాజ్యాంగంలో ఉన్న 5,6 షెడ్యూల్స్ కూడా అమలు చేయాల్సి ఉంది.కానీ శాసనం చేసే శాసన కర్తలు, అమలు చేయాల్సిన అధికారులు, అమలు చేయకపోతే వారితో చేయించాల్సిన న్యాయ స్థానాలు మాట్లాడక పోవడంతో ఆదివాసీ జాతిలో పుట్టిన మేం మాట్లాడక తప్పలేదు. 5 షెడ్యూల్ ప్రాంతం ఆదివాసీలకు రిజర్వ్ చేయబడింది. అంటే ఈ ప్రాంతంలో ఆదివాసీలు మాత్రమే ఉండాలి. ఉదా: టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ అంటే పులులు సంరక్షణ కొరకు రిజర్వ్ చేసిన ప్రాంతమని, ఆ ప్రాంతంలోకి వెళ్లి చూసి రావడమే తప్పా అక్కడ ఉండడానికి వీల్లేదు, ముందుగా అక్కడ ఊర్లు ఉంటే ఖాళీ చేయిస్తారు,అలాగే ఆదివాసీలకు రిజర్వ్ చేసిన 5,6 షెడ్యూల్ ప్రాంతంలోకి ఆదివాసేతరులు లేదా గిరిజనేతరులు వచ్చి వారి వ్యాపారమో, ఉద్యోగమో చేసుకొని వెళ్లిపోవాలి కానీ ఇక్కడే ఉండి ఇక్కడ చట్టాలకు వ్యతిరేకంగా ఉంటామంటే ఎలా,ఆదివాసీ పెద్దల అమాయకత్వం, ఆదివాసీ రాజకీయ నాయకులు కక్కుర్తిపడి ఇక్కడ అవకాశం కల్పించారు.సరే వచ్చారు, వారి వ్యాపారాలు, వారి ఉద్యోగాలు వారు చేసుకొంటే సరిపోయేది, కానీ ఆదివాసీల ఆర్థిక,సామాజిక, రాజకీయాలలో తలదూర్చి ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు పాడు చేసారు. ఇక్కడ రాజకీయాలను గిరిజనేతరుల గుప్పిట్లో పెట్టుకొని దందాలు చేస్తున్నారు. ఎవరైతే రాజకీయ దందాలు చేస్తున్నారో, ఆదివాసీలకు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అనగదొక్కి ఇక్కడ సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార, వ్యవహారాలు కొల్లగొడుతున్నారో వారు ఆదివాసీలకు శత్రువులు తప్పా, ఆదివాసీల పక్షాన బ్రిటిష్ వాళ్ళను ఎదిరించిన అల్లూరి సీతారామరాజు, తమ జీవితం మొత్తం ఆదివాసీలకు అంకితం చేసిన ఐఎఎస్ అధికారులైనా బిడి శర్మ, శంకరన్, ఈఎఎస్ శర్మ మరికొందరు గిరిజనేతరులు, అలాగే ఇప్పటికి ఆదివాసీల పక్షాన నిలబడిపోరాడుతున్న గిరిజనేతరులకు, రాజ్యాంగం సక్రమంగా అమలు కావాలని కోరుకొనే గిరిజనేతరులకు ఆదివాసీలు వ్యతిరేకం కాదని ఆయన ఉద్ఘాటించారు.

## శ్రీ వాసవి సేవా అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో మహా అన్నదాన కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, కారంపూడి, పల్నాడు జిల్లా, జూలై 4;**
పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలో గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం శ్రీ వాసవి సేవా అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో శనివారం దాతలుగా కీర్తిశేషులు వెలుగూరి మస్తానయ్య ధర్మపత్ని వెంకట సుబ్బమ్మ జ్ఞాపకార్థం అన్నప్రసాద భోజనాలకు సహకరించిన వారు వెలుగూరి సత్యనారాయణ ధర్మపత్ని అనసూయమ్మ, మనవడు వెలుగూరి పవన్ ధర్మపత్ని మధుబాల వారి కుటుంబ సభ్యులు సహకారం అందించారు పిడబ్ల్యూడి కాలనీ కారంపూడి, వెలుగూరిసత్యనారాయణ మాట్లాడుతూ ఈ మహా అన్నదానం ప్రతి ఒక్కరూ తమవంతుగా అందరూ సహాయ సహకారాలు అందించి ముందుకు నడిపించాలని కొని ఆడారు, ఈ నారాయణ సేవా కార్యక్రమంలో శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి. రామారావు, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, పల్లా పద్మ, చింతల శారద, సముద్రాల పద్మ, భాను తేజ తదితరులు పాల్గొన్నారు.

## శంకుపర్తి భూ సమస్యలు జనసేన పార్టీ అధిష్టానానికి వివరించిన అనంతగిరి మండల అధ్యక్షులు చిట్టం మురళి

**అనంతగిరి జనసముద్రం న్యూస్: జులై 5**
అనంతగిరి మండలం గుమ్మకోట పంచాయతీ పరిధిలోని శంకుపర్తి గ్రామంలో గిరిజనుల భూముల ఆక్రమణలకు సంబంధించిన అంశాన్ని జనసేన పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్లు జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు చిట్టం మురళి తెలిపారు.
విజయవాడ సమీపంలోని మంగళగిరిలో ఉన్న జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివ శంకర్ ని కలిసి శంకుపర్తి గ్రామంలో నెలకొన్న భూ సమస్యలను ఆయనకు సమగ్రంగా వివరించారు. గిరిజనుల హక్కులు, భూ రక్షణకు సంబంధించిన అంశాలపై ప్రత్యేకంగా చర్చించినట్లు తెలిపారు.
ఈ సందర్భంగా చిట్టం మురళి మాట్లాడుతూ, గుమ్మకోట పంచాయతీ పరిధిలోని శంకుపర్తి గ్రామానికి చెందిన అమాయక గిరిజనులను కొంతమంది భూ వ్యాపారులు మోసపూరితంగా లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు. మాజీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభ రవిబాబు, చంద్రమోహన్



మారుతి, పాపారావు తదితరులు గ్రామస్థులకు మద్యం తాగించి వారి నుంచి విలువైన భూములను అక్రమంగా స్వాధీనం చేసుకున్నారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.
గ్రామస్థులకుఅసలుపరిస్థితులనుతెలియనివ్వకుండా, వివిధ మార్గాల్లో మోసాలకు పాల్పడి సుమారు 120 ఎకరాల గిరిజన భూములు అక్రమంగా కబ్జా చేశారని ఆయన ఆరోపించారు. గిరిజనుల
జీవనాధారమైన భూములను రక్షించాల్సిన అవసరం ఎంతో ఉందని, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ అధిష్టానాన్ని కోరినట్లు తెలిపారు.
అంతేకాకుండా, గిరిజనుల భూములను తిరిగి అసలు హక్కుదారులకు అప్పగించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని, భూ అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. శంకుపర్తి గ్రామ ప్రజలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని, గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం అన్ని స్థాయిల్లో ఉద్యమిస్తామని చిట్టం మురళి స్పష్టం చేశారు.
జనసేన పార్టీ ఎల్లప్పుడూ గిరిజనుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటుందని, శంకుపర్తి భూ సమస్య పరిష్కారానికి పార్టీ పూర్తి స్థాయిలో సహకరిస్తుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హామీ ఇచ్చినట్లు మురళి తెలిపారు.
ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు చిట్టం మురళితో పాటు మండల కార్యదర్శి లక్ష్మణ్, మర్దగూడ సెగ్మెంట్ పీసా కార్యదర్శి రవి తదితరులు పాల్గొన్నారు.

## మొన్న మావి గన్,. నిన్న విజయవాడ .. రేపు ఏమిటి జగన్?. రాష్ట్ర మాజీ డైరెక్టర్. కొమరా వెంకట నరసయ్య

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూలై 4:**
రాష్ట్ర రాజధానిపై రోజుకో ప్రకటన చేస్తున్న జగన్ రెడ్డి వింత ప్రకటనలు , తుగ్లక్ పరిపాలను గుర్తుకు తెస్తున్నాయని రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాజంపేట నియోజవర్గం టిడిపి సీనియర్ నాయకులు కొమరా వెంకట నరసయ్య విమర్శించారు. సిద్ధవటం మండలం మాధవరం గ్రామంలోని టిడిపి సీనియర్ నాయకు డు ఎన్నారై చలపాటి చంద్ర గృహంలో శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.
జగన్ రెడ్డి ప్రజలు తనకు ఇచ్చిన అధికారాన్ని సద్వినియోగం చేసుకోక తన అసమర్థతతో చేతకానితనంతోఅవినీతి అక్రమాలలో మునిగిపోయి ఆ పార్టీని బంగాళాఖాతంలో కలిసిపోయే విధంగా వ్యవహరించారన్నారు. గొడ్డలి పార్టీ చేసిన అరాచకాండ కు తట్టుకోలేని ప్రజలు 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడగొట్టారని అన్నారు. మొదట మూడు రాజధానులు తర్వాత మొన్నటికి మొన్న మావిగన్, నిన్న విజయవాడ రాజధానిగా ఉంటే బాగుంటుందంటూ భిన్నమైన ప్రకటనలు చేసి, రాష్ట్ర ప్రజల్లో నవ్వులు పాలై తుగ్లకును మరిపించే విధంగా మాట్లాడుతున్నారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఒక్క సీటు కూడా ఏకగ్రీవంగా జరిగితే కఠిన చర్యలు తప్పవని ఆ పార్టీకి చెందిన ఇన్చార్జిలను ఎమ్మెల్యేలను ఎంపీలను బెదిరించే స్థాయికి జగన్ రెడ్డి దిగజారారని విమర్శించారు. ఇకపోతే రాజంపేట నియోజవర్గంలోని ఆరు మండలాల్లో నీ , నాయకులను కలుపుకొని వెళ్లడంలో ఇన్చార్జి జగన్ రాజు పూర్తిస్థాయిలో విఫలమైనారని అన్నారు. సుండుపల్లె మండలంలో



రాష్ట్ర కార్యదర్శి మహేష్ నాయుడు, నందలూరు మండలంలో మేడ విజయ శేఖర్ రెడ్డి, సిద్ధవటం మండలంలో రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి సీనియర్ నాయకుడు జగదీశ్ రెడ్డి జవహర్ బాషా, తదితరులు ఇన్చార్జి వ్యవహార శైలిపై విభేదించి ఎక్కడికక్కడ పార్టీ కార్యక్రమాలను పై నాయకులు స్వతంత్రంగా నిర్వహించుకుంటున్నారని తెలిపారు . అదేవిధంగా ఒంటిమిట్ట మండలంలో కూడా రెండు గ్రూపులు ఉన్నాయని రాజంపేటలో నాయకులు కూడా ఎవరికి వారు వ్యక్తిగతంగా ఏకాభిప్రాయం లేకుండా పార్టీ కార్యక్రమాలు నిర్వహించుకుంటూ ఇన్చార్జి వ్యవహారంపై కినుక వహించి తమ అసమ్మతిని బహిరంగంగా వ్యక్తం చేస్తున్నారనీ అన్నారు. ఇటీవల జరిగిన ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల్లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి క్రియాశీలక పాత్ర పోషించకపోయి ఉంటే కచ్చితంగా నాలుగువేల ఓట్లతో ఓడిపోయి ఉండేవారమని అన్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అందరిని కలుపుకుపోయే స్థిరమైన నాయకత్వాన్ని అందించాలని అలా కాకుండా పోతే 6 మండలాలలో నష్టపోతుందని కనుక అధినేత నారా చంద్రబాబునాయుడు లోకేష్ వెంటనే నష్ట నివారణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నియోజవర్గంలో గతంలో పార్టీ ముద్ర అనేది ఉండిందని , నేడు దీనికి భిన్నంగా జగన్ రాజు త మ రాజముద్ర వేసుకోవాలని తీవ్రంగా ఆరాటపడుతున్నారన్నారు. ఇది పార్టీకి చాలా నష్టదాయకమైన పరిణామమని ఆయన విమర్శించారు. పార్టీలో కొనసాగుతున్న గ్రూపుల వ్యవహారంపై పార్టీ నాయకత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. పార్టీ నిర్ణయం పై వేచి చూచే ధోరణితో వెళుతున్నామని ఆయన అన్నారు. విమర్శలు వచ్చినప్పుడు వాటిని సరిదిద్దుకొని పోయే విధానం పాటించకుండా తాను నియమించుకున్న పార్టీ అధ్యక్ష కార్యదర్శులతో క్లస్టర్ ఇన్చార్జిలతో విమర్శలపై ప్రతి విమర్శలు జగన్ రాజు చేయిస్తున్నారని నాయకుల మధ్య విభేదాలు పెట్టేందుకే విభజించు ఆలోచించు సిద్ధాంతాన్ని జగన్ రాజు ప్రవేశపెట్టారని దుయ్యబట్టారు. ఈ విలేకర్ల సమావేశంలో రాజంపేట పార్లమెంట్ పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు పుత్త రామచంద్రయ్య , సీనియర్ నాయకులు మామిళ్ళ ఈశ్వరయ్య,ఎన్నారై విభాగం మాజీ నాయకుడు చలపాటి చంద్ర, ఒంటిమిట్ట మండలం సీనియర్ నాయకులు పసుపులేటి బ్రహ్మయ్య బామ్మర్ది పామూరు సుబ్రహ్మణ్యం, సీనియర్ నాయకుడు కొత్తపల్లి మురళీమోహన్, నూకల రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా: నివాళులర్పించిన మాజీ హోం మంత్రి తానేటి వనిత.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 4**
**ద్వారక తిరుమల ప్రతినిధి.**
ద్వారకా తిరుమల గ్రామంలో అంబేద్కర్ సెంటర్లో శనివారం పేద, బడుగు, బలహీన వర్గాల శ్రామికుడు, స్వర్గీయ వంగవీటి మోహన రంగా 79వ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి మాజీ హోం మంత్రి, గోపాలపురం నియోజకవర్గ ఇంచార్జ్ తానేటి వనిత ముఖ్యఅతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా తానేటి వనిత స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళి



అర్పించారు. కార్యక్రమానికి హాజరైన పార్టీ శ్రేణులు, అభిమానులు “జోహార్ వంగవీటి మోహన రంగా.. జోహార్“ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం తానేటి వనిత మాట్లాడుతూ.. వంగవీటి మోహన రంగా నిరుపేదల, అణగారిన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు. సమాజంలో వెనుకబడిన వర్గాల హక్కుల కోసం, వారి అభ్యున్నతి కోసం ఆయన నిరంతరం శ్రమించారని గుర్తుచేశారు. పేదల పక్షాన నిలిచి పోరాటం చేసిన ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. రంగా అడుగుజాడల్లో నడుస్తూ ప్రజా సేవ చేయడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, రంగా అభిమానులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వంగవీటి మోహన రంగాకు ఘన నివాళులర్పించిన టీడీపీ నేతలు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 4**
**ద్వారకాతిరుమల ప్రతినిధి.**
బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, దివంగత నేత వంగవీటి మోహన రంగా 79వ జయంతిని పురస్కరించుకుని ద్వారకా తిరుమల గ్రామంలో అంబేద్కర్ సెంటర్లో శనివారం ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ద్వారకాతిరుమల తెలుగుదేశం పార్టీ నాయకులు రంగా విగ్రహానికి పూలమాలలు వేసి, క్షీరాభిషేకం నిర్వహించి తమ గౌరవాన్ని చాటుకున్నారు.
**ఈ సందర్భంగా టిడిపి పార్టీ నాయకులు మాట్లాడుతూ....**
“పేద ప్రజల అభ్యున్నతి కోసం, సామాజిక న్యాయం కోసం వంగవీటి మోహన రంగా చేసిన పోరాటం ఎప్పటికీ మరువలేనిది. ఆయన ఆశయాలను




స్ఫూర్తిగా తీసుకుని నేటి రాజకీయాలు సాగాలి,“ అని పేర్కొన్నారు.
ఆ మహనీయుడిని స్మరించుకుంటూ ‘జోహార్ వంగవీటి మోహన రంగా‘ అంటూ చేసిన నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం ,జూలై 05,2026

# ఘనంగా రంగా జయంతి వేడుకలు





**04-07-2026: జనసముద్రం న్యూస్ , విజయవాడ ప్రతినిధి,ఎన్టీఆర్ జిల్లా విజయవాడ**

మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహనరంగా 79 వ జయంతి వేడుకలు కానూరులో రాధా రంగ మిత్రమండలి బోయిన ఏడుకొండలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు
ఈ సందర్భంగా పరిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు
కమిటీ సభ్యులు మాట్లాడుతూ..
పేదల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా అని కొనియాడారు కులాలకు అతీతంగా ఆయన అభిమానులు ఉన్నారని తెలిపారు ఆయన చనిపోయి 38 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ ఆయన పేరు చెబితే వైబ్రేషన్ వస్తుందని పేర్కొన్నారు
నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకుని సేవా కార్యక్రమాలు చేస్తూ పేదలకు అండగా ఉండాలని అన్నారు
ఈ కార్యక్రమంలో పోతన సత్యనారాయణ, తుమ్మల నాంచారయ్య, పుప్పాల రంగారావు తదితరులు పాల్గొన్నారు

# నేడు 'సర్' కార్యక్రమం పై జరిగిన ఎంపీ, ఎమ్మెల్యే సమీక్ష..!

## దుర్గి, మాచర్ల టౌన్ లో విస్తృత స్థాయి సమావేశాలు..!

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూలై 4;**





ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పేరిట ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న సర్వే గడువు ముగుస్తున్న సందర్భంగా ఆ ప్రక్రియను కూటమి పార్టీల శ్రేణులు వేగవంతం చేసేలా తగు సూచనలు చేసేందుకు నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి లు నియోజకవర్గంలో ఆదివారం బూత్ లెవల్ కేడర్ తో వరుస సమీక్షలు నిర్వహించనున్నారు. ముందుగా ఉదయం 10 గంటలకు దుర్గి మార్కెట్ యార్డు నందు కారంపూడి, దుర్గి, రెంటచింతల మండలాల పరిధిలోని క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లతో, కూటమి పార్టీల శ్రేణులతో సమీక్షిస్తారు. అనంతరం మధ్యాహ్నం 1 గంటకు మాచర్ల పట్టణంలోని నరిశెట్టి కళ్యాణ మండపంలో మాచర్ల టౌన్, వెల్దుర్తి, మాచర్ల రూరల్ మండలాలకు సంబంధించిన క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లతో, కూటమి పార్టీల శ్రేణులతో సమీక్షిస్తారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు దుర్గి మండలం, ధర్మవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారని శనివారం శాసన సభ్యుల వారి కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది.

# ఘనంగా కందుకూరు ఏఎంసీ పాలకమండలి ప్రమాణ స్వీకారం

## ముఖ్య అతిథిగా హాజరైన నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి




**నెల్లూరు, జులై 4 జనసముద్రం జిల్లా ప్రతినిధి**

నూతన చైర్మన్ రాయపాటి సుభాషిణి, కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు
రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసి మన్ననలు పొందాలన్న ఎంపీ
శనివారం ప్రకాశం జిల్లా కందుకూరులో జరిగిన వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవీ స్వీకారోత్సవంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి రాయపాటి సుభాషిణికి, కమిటీ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా సమర్థవంతంగా పనిచేస్తూ, వ్యవసాయ మార్కెట్ కమిటీపై రైతుల్లో మరింత విశ్వాసం పెంపొందించేలా కృషి చేయాలని సూచించారు. రైతులకు మెరుగైన సేవలు అందించి, వారి మన్ననలు పొందే విధంగా బాధ్యతలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 86వ బూత్ లో జరిగిన సర్ ప్రోగ్రాం - ఓటర్ వెరిఫికేషన్



**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, జూలై 4;**

మాచర్ల పట్టణంలో "సర్" కార్యక్రమంలో భాగంగా 86వ బూత్ లో ఓటర్ వెరిఫికేషన్ జరిగింది. ఈ కార్యక్రమంలో 86వ బూత్ ఇంచార్జ్ భాగం హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకుడు మూగి రమణ ని పరామర్శించిన మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూలై 4**

పందిళ్ళపల్లి గ్రామం శ్రీ రామాపురానికి చెందిన టీడీపీ నాయకులు మూగి రమణ గత కొన్ని రోజుల క్రితం కరెంట్ పోల్ పై నుండి కిందపడి కాలు విరగడంతో సర్జరీ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో వారి నివాసం కు వెల్లి పరామర్శించి, వారికి ధైర్యం చెప్పి తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించినారు రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తనయుడు టిడిపి యువ నాయకులు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి
ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ , మండ్ల రామాంజనేయులు, కాజా, యూనిట్ ఇంచార్జ్ భాస్కర్ రెడ్డి, కావలి ఆంజనేయులు తమ్మిశెట్టి రమణ,వైయస్ రమణ బుల్లెట్ రమణ, బూత్ కన్వీనర్ మల్లికార్జున, మాజీ సర్పంచ్ రమణ,కొత్తపల్లి యోగాంజీ, గంగాల శ్రీను, ఓబుల్ రెడ్డి,పందిళ్ళపల్లి గ్రామ టిడిపి నాయకులు,కార్యకర్తలు, తదితరులు ఉన్నారు

# వంగవీటి మోహన్ రంగా 79వజయంతి వేదిక

**జనసముద్రం న్యూస్ చింతలపూడి వెంకట్ 04**



చింతలపూడి పట్టణంలో వంగవీటి మోహన రంగా విగ్రహ నిర్మాణ మరియు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పాలిట పెన్నిధి పత్యర్థుల గుండెల్లో గుబులు పుట్టించినటువంటి స్వర్గీయ వంగవీటి మోహన రంగా 79వ పుట్టినరోజు వేడుకలు చింతలపూడి పాత బస్టాండ్ వంగవీటి మోహనరంగా విగ్రహం దగ్గర నిర్వహించారు
ముందుగా వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం పుట్టినరోజు కేక్ కట్ చేసిన వంగవీటి మోహన్రంగా అభిమానులు కాపు నాయకులు
ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా రాజకీయాలకు అతీతంగా రాజకీయాలకు సంబంధం లేకుండా కుల మతాలు చూడకుండా ప్రతి ఒక్కరికి న్యాయం చేసి ప్రతి ఒక్కరి సమస్యలు తీర్చినటువంటి ఒక వ్యక్తిగా ఒక శక్తిగా అందరి మన్నన లను పొందారని ఆయన సేవలను కొనియాడారు భవిష్యత్తులో కూడా ఆయనఆశయసాధనలకైప్రతి ఒక్కరూ పనిచేయాలని అన్నారు మరి కొంతమంది ప్రముఖులు మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా ఎక్కడ ఎటువంటి సమస్య ఉన్న కార్మిక కర్షక పేదలకు అండగా నిలిచి అందరికీ పూర్తిస్థాయిలో న్యాయం చేసిన ఏకైక వ్యక్తి గా వంగవీటి మోహన రంగా నిలిచారని అన్నారు
ఆయన 79వ జయంతి వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్న ప్రముఖులు
ఈ కార్యక్రమంలో వంగవీటి మోహనరంగా విగ్రహ నిర్మాణ మరియు అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తోట శివ నాగరాజు (నాని), సెక్రెటరీ ముత్యాల శ్రీనివాస్ (చిన్ని), కాపు నియోజకవర్గ పెద్దలు బొడ్డు వెంకటేశ్వరరావు మండల కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు కోలా వెంకన్న, నగర ప్రముఖులు మరియు టిడిపి నాయకులు తాటి అప్పారావు, గంధం చంటి, తల్లా బత్తుల శ్రీనివాస్, ఆత్మూరు సుబ్బారావు, మారుమూడి తామస్, విక్రమ్ నాయుడు, కోట శ్రీను, బొల్లం శంకర్ తదితరులు పాల్గొన్నారు

# పల్నాటి ఆధ్యాత్మిక పునర్వైభవం పరిఢవిల్లాలి..!

## శ్రీ మహా శైవ క్షేత్రంలో జూలకంటి ప్రత్యేక పూజలు..!







**జనసముద్రంన్యూస్, దాచేపల్లి, మాచర్ల, జూలై 4;**

పల్నాటి ఆధ్యాత్మిక పునర్వైభవం ప్రపంచానికి చాటేలా పరిఢవిల్లాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. టీటీడీ బోర్డు మెంబర్ జంగా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శనివారం దాచేపల్లి మండలం, గామాలపాడు గ్రామంలో పల్నాటి నాగమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించి,పూజించిన శ్రీ పార్వతీదేవి సమేత శ్రీ చెన్న మల్లికార్జున స్వామి వారి దేవస్థాన ప్రాంగణంలో నిర్మించిన ఉప ఆలయాలు, జీవ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా..,
ధ్వజస్తంబానికి నమస్కరించి, ఆలయాల్లో కొలువుదీరిన దేవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదికపై ఆయన మాట్లాడారు. పల్నాడులోని చారిత్రాత్మక ఘట్టాలను,వారసత్వాన్ని భావి తరాలకు తెలిపేలా జంగా నిర్వహిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ఆధ్యాత్మిక చింతనకు, ప్రాచీన చరిత్రకు నెలవుగా ఈ ప్రాంత గడ్డ నిలవడం మన అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, గురజాల ఎమ్మెల్యే యరపతినేనిశ్రీనివాసరావు,ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, జీడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ మక్కెన మల్లిఖార్జునరావు, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాదరావు, మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడలో స్వర్గీయ వంగవీటి మోహనరంగా 79వ జయంతి వేడుకలు.

**- స్వర్గీయ రంగా చూపిన ధైర్యం, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం:ఎమ్మెల్యే వెనిగండ్ల రాములి**
**- గుడివాడలో స్వర్గీయ వంగవీటి మోహనరంగా 79వ జయంతి వేడుకలు....**
**- ఏజికే స్కూల్ సెంటర్‌లో రంగా విగ్రహానికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కూటమినేతల నివాళి....**
**- జోహార్ వంగవీటి మోహనరంగా అంటూ కూటమి నాయకుల నినాదాలు....**
**- ఏజికే స్కూల్ సెంటర్‌ను రంగా చౌక్‌గా అభివృద్ధి చేస్తామనీ....ఎమ్మెల్యే హామీ**
**- రంగా అభిమానులకు రాజకీయ ప్రాధాన్యత ఇస్తున్నా ఎమ్మెల్యే రాముకు ధన్యవాదాలు:కూటమి నేతలు**



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.జులై.04.**

స్వర్గీయ వంగవీటి మోహనరంగా చూపిన ధైర్యం, పోరాట స్ఫూర్తి నేటి తరం యువతకు ఆదర్శప్రాయమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. రంగా చూపిన మార్గాలు తనలాంటి ఎందరికో ఆచరణీయమని పేర్కొన్నారు.
స్వర్గీయ వంగవీటి మోహనరంగా 79వ జయంతి వేడుకలను కూటమి పార్టీల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.
ఏజికే స్కూల్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కూటమి నాయకులు రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతలతో కలిసి "జోహార్ వంగవీటి మోహనరంగా" అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం జయంతి కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే రాము నాయకులకు తినిపించారు... రంగా అభిమానులకు మిఠాయిలు పంచారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ, "రంగా బడుగు బలహీన వర్గాల కోసం జీవితాంతం పోరాడిన నాయకుడన్నారు. కార్మిక నేతగా, పేదల పక్షపాతిగా ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. కూటమి ప్రభుత్వం రంగా లాంటి మహనీయుల ఆశయాల సాధనే లక్ష్యంగా పనిచేస్తోంది" అన్నారు.
అభిమానుల విజ్ఞప్తి మేరకు ఏజికే స్కూల్ సెంటర్‌ను రంగా చౌక్‌గా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, సాధ్యాసాధ్యాలను పరిశీలించి ప్రముఖంగా ఉండేలా చౌక్‌లో రంగా విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.
గుడివాడ టీడీపీ అధ్యక్షుడు పంద్రాజు సాంబయ్య మాట్లాడుతూ రంగా అభిమానులకు రాజకీయ ప్రాధాన్యత ఇస్తున్న ఎమ్మెల్యే రాముకు ధన్యవాదాలు తెలిపారు. ఏజికే స్కూల్ సెంటర్‌ను వంగవీటి మోహనరంగా చౌక్‌గా మార్చాలని విజ్ఞప్తి చేశారు.
జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ రంగా ఆదర్శాలను అందరం ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మురికి కూపంలా ఉన్న రంగా విగ్రహ పరిసరాలను అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే రాముకు కృతజ్ఞతలు తెలిపారు.
జయంతి వేడుకల్లో జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు,గుడివాడ టిడిపి అధ్యక్షులు పంద్రాజు సాంబశివరావు, కూటమి పార్టీల నాయకులు దారపు రెడ్డి మనీశ్వరరావు, పందిళ్ళ మల్లీ, చేకూరు జగన్మోహన్రావు,సందు పవన్, దేవాది నాగేశ్వరరావు, పంచకర్ల అమర్, జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, వద్దే గిరి, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, గుత్తా చంటి, యార్లగడ్డ సుధారాణి, కంచనపల్లి సుబ్రమణ్యం, వడ్డాది నాగరాజు, వసంతవాడ దుర్గారావు, బలసాని భవాని, రమేష్ చౌదరి, దాసరి మహేష్, పాండు, ఇమాన్యుల్, పంచకర్ల మహేష్,తెర్లి రాజేష్, బోయిన కృష్ణ అజయ్ బాబు ఆకుల నాగ సుబ్రహ్మణ్యం, మాదాల సురేష్, సాయన రాజేష్, షణ్ముఖ రెడ్డి, పంచమర్తి శ్రీనివాసరావు, దారపురెడ్డి మహేశ్వరరావు , గొర్ల శ్రీలక్ష్మి, వంగకుండు ఆదినారాయణ, పాలసీ ఉమా, మద్దుకూరి ప్రభాకర్, బొంబాయి శ్రీను, మరిది రోహిణి,నాఖ మౌలాలి, సయ్యద్ జబీన్, పాండు, పులవర్తి డేవిడ్, కొడాలి రాజా, సమెట్ల వరుణ్, గుర్రాల అరవింద్, పైడిముక్కల వంశీ, పెద్ద సంఖ్యలో రంగా అభిమానులు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

**జనసముద్రం న్యూస్ అమడగూరు 04/07/2026**



సత్యసాయి జిల్లా ఆమడగూరు మండల పూలుకుంటపల్లి గ్రామం లోకాస్ పల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శివశంకర్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిషర్ల గుండెల్లోకి దూసుకుపోయిన విప్లవబాణం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని తెలియజేశారు. దేశం కోసం జీవించిన వారు ఎందరో దేశం కోసం ప్రాణం అర్పించిన వారు కొందరే ఆ కొందరిలో చిరస్థాయిగా నిలచిపోయిన మహావీరుడు అల్లూరి సీతారామరాజు. రోజు ఆయన జయంతిని జరుపుకోవడం గర్వకారణంగా ఉందని తెలియజేశారు స్వాతంత్ర పోరాట చరిత్రలో సువర్ణ అక్షరాలతో నిలిచిపోయిన మన్యం వీరుడు అగ్గిపిడుగు విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. ప్రస్తుతం అనకాపల్లి జిల్లా పాండ్రంగిలో జన్మించారు .. చిన్న వయసులోనే సంస్కృతం జ్యోతిష్యం విలువిద్య గుర్రపు స్వారీ వంటి విద్యలలో ప్రావీణ్యం సంపాదించిన అల్లూరి 1917 లో మన్యంలో అడుగుపెట్టి అక్కడ గిరిజనులు పడుతున్న బాధలను దయనీయ పరిస్థితిని చూసి చలించిపోయారు. 1922 ఆగస్టు 22 నుండి 24 వరకు వరుసగా చింతపల్లి కృష్ణా దేవి పేట రాజవొమ్మంగి స్టేషన్లలో దాడికి పాల్పడ్డారు. చివరకు 1924 మే లో బ్రిటిష్ వారు చింత చెట్టుకు కట్టి కాల్చి చంపారు ఆయన త్యాగ ఫలితం 1947 ఆగస్టు 15న భారతదేశ వినికి స్వాతంత్రం వచ్చిందని తెలియజేశారు.

# ఘాట్ రోడ్డు నిర్మాణంలో వేగం.

## భక్తుల సౌకర్యార్థం దేవస్థాన ఉన్నతాధికారుల కీలక సమావేశం.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జులై 4 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ఐ. యస్ జగన్నాధపురంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అధికారులు వేగవంతమైన చర్యలు చేపడుతున్నారు. ఆలయ మాస్టర్ ప్లాన్ అమలు మరియు ఘాట్ రోడ్డు నిర్మాణ పనులపై శనివారం దేవదాయ ధర్మదాయ శాఖ మరియు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో ఉమ్మడి సమీక్షా సమావేశం జరిగింది.దేవస్థానానికి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ఘాట్ రోడ్డు నిర్మాణాన్ని ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా ప్రతిపాదించిన పనుల ప్రస్తుత స్థితిగతులపై అధికారులు సుదీర్ఘంగా చర్చించారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా, నిర్ణీత సమయంలోగా పూర్తి చేసేందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందించారు.ఈ కీలక సమీక్షా సమావేశంలో దేవదాయ శాఖ నుండి చీఫ్ ఇంజనీర్ శేఖర్, టెక్నికల్ అడ్వైసర్ సుబ్బారావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ త్రినాధరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్, ఏఈఓ రమణరాజు, ఆర్కిటెక్ట్ కన్సల్టెంట్ కృష్ణన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం నుండి సూపరింటెండింగ్ ఇంజనీర్ రమేష్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణుగోపాల్, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీకాంత్ హాజరై నిర్మాణాలకు సంబంధించిన సాంకేతిక అంశాలను వివరించారు.ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా దేవస్థానాన్ని అన్ని వసతులతో అభివృద్ధి చేస్తామని అధికారులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# అల్లూరి సీతారామరాజు జయంతిఘనంగా చింత పల్లి లో



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూలై 4**

అల్లూరి జిల్లా చింత పల్లి మండలం "స్వేచ్ఛ కోసం పోరాడిన యోధుడిని స్మరించడం మాత్రమే కాదు, ఆయన ఆశయాలను ఆచరించడమే నిజమైన నివాళి."అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా జనసేన పార్టీ నాయకులు వంతల రాజారావు మాట్లాడుతూ, గిరిజనుల హక్కులు, గౌరవం, అభివృద్ధి కోసం అల్లూరి చూపిన మార్గంలోనే నడుస్తామని అన్నారు.ఈ రోజు నేను పుట్టిన రోజు కూడా కావడం నా అదృష్టంగా భావిస్తున్నాని

"అడవి గిరిజనుల జీవనాధారం... గిరిజనుల గౌరవమే దేశ గౌరవం."

గిరిజన యువత విద్య, ఉపాధి, ఆరోగ్యం, భూమి హక్కులు, సంస్కృతి పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ చైతన్యవంతులై ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

"అల్లూరి పోరాటం ముగియలేదు... అది ప్రతి గిరిజన హక్కు సాధించే వరకు కొనసాగుతూనే ఉంటుంది."

గిరిజన సమాజం తమ రాజ్యాంగ హక్కులను తెలుసుకుని, విద్యను ఆయుధంగా చేసుకుని అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని, అదే అల్లూరి సీతారామరాజుకు మనం అందించే గొప్ప నివాళి అని వంతల రాజారావు పేర్కొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణలో నిర్లక్ష్యం వద్దు

## - తహసీల్దార్ మల్లికార్జున నాయుడు



**పుల్లలచెరువు, జులై 5 ( జనసముద్రం న్యూస్ )**

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని పుల్లలచెరువు తహసీల్దార్ నలగాటి మల్లికార్జున నాయుడు హెచ్చరించారు.

శనివారం పుల్లలచెరువు మండలంలో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలతో మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన ధ్రువపత్రాలను సేకరించి వాటిని వెంటనే డిజిటలైజేషన్ చేయాలని సూచించారు. ప్రత్యేక సవరణ కార్యక్రమానికి ఈ నెల 14వ తేదీ వరకు మాత్రమే గడువు ఉన్నందున, నిర్ణీత సమయంలోగా అన్ని పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి బీఎల్‌వో కూడా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, పనిలో అలసత్వం లేదా నిర్లక్ష్యం ప్రదర్శిస్తే మెమోలు జారీ చేయడంతో పాటు శాఖాపరమైన చర్యలు కూడా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా, తప్పులు లేకుండా రూపొందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తహసీల్దార్ మల్లికార్జున నాయుడు సూచించారు.

# గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు వీరే

**తూర్పుగోదావరి/ సీతానగరం/ జూలై 04/ జనసముద్రం న్యూస్ :**

స్థానిక మండలంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు నియమించిన విషయం మనకు విధితమే. కాగా ఇటీవల కాలంలో డిప్యూటీ ఎంపీడీవో మూర్తి, డిప్యూటీ తాసిల్దార్ సునీత బదిలీల కారణంగా వారి స్థానాల్లో కొన్ని మార్పులు చోటు చేసుకున్నాయి. కూనవరం,రఘుదేవపురం,ములకలంకగ్రామపంచాయతీలకు ఎంపీడీవో ఎం భారతి కొనసాగుతోనే ఉండగా, డిప్యూటీ ఎంపీడీవో మూర్తి బదిలీ స్థానంలో ఏవో(ఎంపీపీ) కె. సుబ్రహ్మణ్యం రాపాక, ముగ్గళ్ళ, వెదుళ్ళపల్లి,సీతానగరం,సింగవరం గ్రామపంచాయతీలకు బాధ్యతలు తీసుకోవడం జరిగింది. ఇనుగంటి వారి పేట, బొబ్బిలంక, జాలముడి గ్రామపంచాయతీకి బాధ్యతలు నిర్వహిస్తున్న డిప్యూటీ ఎంపీడీవో ఎంవి రెడ్డికి అదనంగా చినకొండేపూడి పంచాయతీ బాధ్యతలు చేపట్టారు. చీపురుపల్లి, పురుషోత్తపట్నం, వంగలపూడి, నాగంపల్లి పంచాయతీలకు తాసిల్దార్ అంకం శ్రీనివాస్ బాధ్యతల్లో కొనసాగుతున్నారు. మునికూడలి, ఉండేశ్వరపురం గ్రామపంచాయతీలకు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వివిఎస్ ప్రకాష్, కాటవరం, మిర్తిపాడు పంచాయతీలకు బాధ్యతలు నిర్వహిస్తున్న మండల అగ్రికల్చరల్ ఏవో గౌరీ దేవికి అదనంగా నల్గొండ పంచాయతీ బాధ్యతలను ఇవ్వడం జరిగింది. అధికారులు బదిలీ జరిగే వరకు వీరు పంచాయతీ ప్రత్యేక అధికారులుగా కొనసాగే అవకాశం ఉన్నట్లుగా సమాచారం.

# తేనేటి విందులో పాల్గొన్న

## టిడిపి యువ నాయకులు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూలై 4**

చౌటపల్లి గ్రామం గొల్లపల్లి కి చెందిన తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షుడు చెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆహ్వానం మేరకు.. తేనేటి విందులో పాల్గొన్న రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి తనయుడు నిచ్చల్ నాగిరెడ్డి ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ , మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫి నాయక్ ,టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి , గంగమ్మ ఆలయ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు యాదవ్ , రాష్ట్ర దళిత వేదిక ఉపాధ్యక్షుడు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు , క్లస్టర్ కన్వీనర్ శంఖారాపు జయరాం , యాగంటి పాపయ్య,ప్రతాపరెడ్డి , జనార్ధన్ రెడ్డి,ఆదిమూలం రామచంద్ర ఆదిమూలం గంగయ్య, మాజీ సర్పంచులు కేశవయ్య, లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీటీసీ గంగయ్య, యూనిట్ ఇంచార్జ్ లు బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్, కావలి ఆంజనేయులు, రెడ్డప్ప రెడ్డి, ఐ టీడీపీ అధ్యక్షుడు రౌతు శివశంకర్,కిరణ్, శివ, ధర్మారెడ్డి, ధనకొండయ్య, కుర్ర సునీల్, టిడిపి యూత్, నాగిరెడ్డి యాదవ్, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మాదిగల ఐక్యతతోనే సామాజిక న్యాయం.



**పుల్లల చెరువు, జులై 5 జనసముద్రం న్యూస్.**

మాదిగల ఐక్యతతోనే సామాజిక న్యాయం, రాజకీయ సాధికారత సాధ్యమవుతుందని మార్కాపురం జిల్లా ఏమ్మార్పి ఎస్ అధ్యక్షులు పీటర్ మాదిగ అన్నారు. ఈ నెల ఏడవ తేదీన ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో నిర్వహించనున్న మాదిగల పుణ్యక్షేత్రం శంకుస్థాపన, మహా సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభకు సంబంధించిన గోడపత్రి క ను పుల్లల చెరువులో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీటర్ మాదిగ మాట్లాడుతూ, మాదిగ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్ర చర్చ జరిపి, భవిష్యత్ కార్యాచరణను రూపొందించేందుకు ఈ సభ వేదిక కానుందని ఆయన తెలిపారు.సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో మాదిగలకు ప్రాధాన్యం దక్కేలా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించుకోవడం తో పాటు ఎస్సి వర్గీకరణ అంశం పై సమాజంలో మరింత చైతన్యంతీసుకురావడమే ఈ సభ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఇటీవలి కాలంలో దళిత క్రైస్తవుల పై దాడులు పెరిగాయని, వారికి ప్రభుత్వం భరోసా కల్పించాలని 1950 ప్రెసిడెంషియల్ ఆర్డర్ ను రద్దు చేసి, రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ను పరిరక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

మాదిగ సమాజ అభ్యున్నతి కోసం కుల, ప్రాంత, రాజకీయాల కత్తితంగా ప్రతి ఒక్కరు ఐక్యంగా ముందుకు రావాలని ఆయన పిలుపు నీచ్చారు. యువత, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో ఈదుమూడి గ్రామానికి తరలి మహాసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి పల్లె. వెంకటయ్య, నందిగం. సామ్యూల్, బడిపాటి. పెద్దోడు, పుల్లల చెరువు యువసేన అధ్యక్షులు రావూరి. బన్నీ, లింగంగుంట్ల. అభిషేక్, రావూరి. బాధరయ్య, బడిపాటి. నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మార్జిన్‌పైనే చెత్త కుప్పలు.. ప్రగడవరంలో వాహనదారుల తీవ్ర ఇబ్బందులు!

**జనసముద్రం న్యూస్ చింతలపూడి వెంకట్ 04**

ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం పంచాయతీ పరిధిలో నిత్యం ప్రయాణించే వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంచాయతీ సిబ్బంది గ్రామంలో సేకరిస్తున్న తడి, పొడి చెత్తను రోడ్డు మార్జిన్‌పైనే గుట్టలుగా వేస్తుండటమే ఇందుకు ప్రధాన కారణం. రోడ్డు పక్కనే చెత్తను పేరుస్తుండటంతో రహదారిపై వెళ్లే ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఒకవైపు ఈ చెత్త వల్ల రోడ్డు మార్గం ఇరుకుగా మారి ప్రమాదాలు జరిగే అవకాశం ఉండగా, మరోవైపు రోజుల తరబడి చెత్త అక్కడే పేరుకుపోవడంతో తీవ్ర దుర్వాసన వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమలు, ఈగలు పెరిగిపోయి పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని,



అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు.

"గ్రామాన్ని శుభ్రం చేయాల్సిన పంచాయతీ వారే.. ఇలా ప్రధాన రహదారి మార్జిన్‌పై చెత్త వేయడం ఏంటో అర్థం కావడం లేదు. రాత్రి వేళల్లో ఇక్కడ ప్రయాణించాలంటే భయంగా ఉంటోంది" అని పలువురు వాహనదారులు వాపోతున్నారు.



చెత్తను రోడ్డు మార్జిన్‌పై కాకుండా ఊరికి దూరంగా డంపింగ్ యార్డు ఏర్పాటు చేసి తరలించాలని, తక్షణమే రోడ్డు పక్కన ఉన్న చెత్త కుప్పలను తొలగించి వాహనదారుల ఇబ్బందులను తీర్చాలని ప్రగడవరం గ్రామ ప్రజలు, ప్రయాణికులు పంచాయతీ ఉన్నతాధికారులను కోరుతున్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి.. వంగవీటి రంగా ఘనంగా జయంతి వేడుకలు.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 4 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

పేద, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, శ్రామికుల పక్షపాతి స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా 79వ జయంతి వేడుకలు శనివారం ద్వారకాతిరుమల అంబేద్కర్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. స్థానిక కాపు నాయకులు, జనసేన శ్రేణులు కలిసి ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా జరిపారు.ఈ సందర్భంగా వంగవీటి రంగా విగ్రహానికి అభిమానులు పాలాభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలోపాల్గొన్ననాయకులుమాట్లాడుతూ..."వంగవీటి రంగా కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, ఆయన అణగారిన వర్గాల గొంతుక. అన్యాయాన్ని ఎదిరించడంలో, పేదలకు అండగా నిలవడంలో ఆయన చూపిన చొరవ నేటికీ మనందరికీ స్ఫూర్తిదాయకం" అని పేర్కొన్నారు.



రంగా ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల జనసేన సీనియర్ నాయకులు తరగళ్ళ శ్రీనివాసరావు, వీర మహిళ మనుబోలు అరుణ,



జనసేన గ్రామ అధ్యక్షులు కోట అంజని కుమార్, పెద్దిరెడ్డి శ్రీనివాసరావు, అంబటి రాజేష్, కోపల్లి గోపి నాయుడు, మెట్టపల్లి మాణిక్యం, తాటి చిన్ని, చింతా మణికంఠ, విజయ్, కోపల్లి స్వామి నాయుడు మరియు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొని, 'జోహార్ వంగవీటి రంగా' అంటూ నినాదాలు చేశారు. దీంతో ఆ ప్రాంతం మొత్తం రంగా అభిమానుల నినాదాలతో మార్మోగింది.

# ఎనికేపాడులో విస్తృత ట్రాఫిక్ తనిఖీలు:

## మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**ఎనికేపాడు,జూలై 4: జన సముద్రం న్యూస్**

ఎనికేపాడుఎన్టీఆర్ జిల్లా 100 ఫీట్ రోడ్డులోని హెచ్.పి. (HP) పెట్రోల్ బంక్ సమీపంలో శనివారం పోలీసులు విస్తృత ట్రాఫిక్ తనిఖీలు చేపట్టారు. రహదారి భద్రతను పటిష్టం చేయడం, ప్రమాదాల నివారణ మరియు ట్రాఫిక్ క్రమశిక్షణే లక్ష్యంగా కృష్ణబాబు పర్యవేక్షణలో ఈ ప్రత్యేక 'డ్రంక్ అండ్ డ్రైవ్' తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసులు ప్రధాన రహదారిపై వెళ్లే ద్విచక్ర వాహనాలు, కార్లు మరియు ఇతర వాహనాలను నిలిపి, వాహనదారులను నిశితంగా పరిశీలించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే తీవ్ర పరిణామాల గురించి వాహనదారులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. మద్యం మత్తులో వాహనం నడపడం అనేది కేవలం చట్ట ఉల్లంఘనే కాకుండా, అది ఒక సామాజిక నేరమని, దీనివల్ల తమ ప్రాణాలకే కాకుండా రోడ్డుపై వెళ్లే



తోటి ప్రయాణికుల ప్రాణాలకు కూడా పెను ప్రమాదంవాటిల్లుతుందనిఅధికారులుహెచ్చరించారు .నిబంధనలను బేఖాతరు చేస్తూ, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై మోటారు వాహన చట్టం ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు. కేవలం జరిమానాలతో సరిపెట్టకుండా, వాహనాల సీజ్ చేయడం మరియు అవసరమైతే కోర్టు ద్వారా జైలు శిక్ష పడేలా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించాలని, ముఖ్యంగా కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతమైనపౌరులుగా సురక్షిత ప్రయాణానికి సహకరించాలని ఈ సందర్భంగా పోలీసులు కోరారు. రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి ఆకస్మిక తనిఖీలుకొనసాగుతాయని,వాహనదారులు ఎప్పుడూ నిబంధనలకు అనుగుణంగా ప్రయాణించాలని అధికారులు సూచించారు.

# అల్లూరికి నివాళులర్పించిన

## జక్కంపూడి విజయలక్ష్మి

**తూర్పుగోదావరి/ సీతానగరం/ జూలై 04/ జనసముద్రం న్యూస్ :**

స్థానిక మండలంలోని చిన్నకొండెపూడి గ్రామంలో శనివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు జక్కంపూడి విజయలక్ష్మి విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మన్యం గిరిజనులను సంఘటితం చేసి బ్రిటిష్ పాలనను గడగడలాడించిన వీరుడు అల్లూరి అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, చలమళ్ళ సుజిరాజు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రైతులు సబ్సిడీ లో ప్రభుత్వం ఇస్తున్న కందులను వినియోగించుకోవాలి : ఎస్ ఎం డి సెఫి నాయక్



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జులై 4**

రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అలాగే ప్రస్తుతం అందుబాటులో ఉన్నటువంటి సబ్సిడీలో కందులను కూడా వినియోగించుకోవాలని లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్.ఎమ్.డి. షఫీ నాయక్ పేర్కొన్నారు . స్థానిక రైతు సేవా కేంద్రంలో జరిగిన కందుల విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, లబ్ధిదారులైన రైతులకు విత్తన సంచులను అందజేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.ఎమ్.డి. షఫీ నాయక్ మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న పెట్టుబడి భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. సబ్సిడీపై లభిస్తున్న ఈ నాణ్యమైన కందుల విత్తనాలను సకాలంలో సాగు చేయడం ద్వారా, అధిక దిగుబడి సాధించి ఆర్థికంగా లాభపడాలని సూచించారు.కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయాధికారి (ఎం ఏ ఓ) రోజారాణి మరియు ఉద్యానవన అధికారి సిందూరి మాట్లాడుతూ, విత్తన శుద్ధి పద్ధతులు, నేల స్వభావం మరియు సాగులో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన కల్పించారు.

శాస్త్రీయ పద్ధతులను అనుసరించడం ద్వారా పంట దిగుబడిని మెరుగుపరచుకోవచ్చని వారు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు పక్కీరయ్య, ముక్తియార్ అహ్మద్, అలీ మరియు రైతులు, స్థానిక వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి వ్యవసాయ శాఖ

**అక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూలై 4**

రాబోయే ఖరీఫ్ సీజన్‌లో ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షపాతం అస్థిరంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. లక్కిరెడ్డిపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎస్ ఎన్ డి షఫీ నాయక్, వ్యవసాయ అధికారి జి. రాజకుమారి , డి ఆర్ డి ఏ సిబ్బంది, రైతులు, పాల్గొని గ్రామ ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాలు ఆలస్యంగా పడటం, తక్కువ వర్షపాతం నమోదవడం, అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వాతావరణ శాఖ సూచనలను అనుసరించి సాగు పనులు చేపట్టాలని సూచించారు.

– వాతావరణ సూచనలను ప్రతిరోజూ గమనించి వాటి ఆధారంగా వ్యవసాయ కార్యకలాపాలను నిర్వహించాలి.




– వర్షాలు స్థిరంగా ప్రారంభమైన తర్వాతే ప్రధాన పంటల విత్తనాలు వేయాలి.

– ధృవీకరించిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే ఉపయోగించాలి.

– తక్కువ కాలంలో పండే మరియు కరువును తట్టుకునే పంట రకాలను ఎంపిక చేసుకోవాలి.

– వర్షపు నీటిని పొలాల్లో నిల్వ ఉంచేందుకు గట్లు, ఇంకుడు గుంతలు వంటి నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలి.

– నేలలో తేమను కాపాడేందుకు మల్చింగ్ మరియు ఇతర తేమ సంరక్షణ పద్ధతులను పాటించాలి.

– సమతుల్య ఎరువుల వినియోగంతో పాటు సమగ్ర చీడపీడల యాజమాన్యాన్ని అమలు చేయాలి.

– పంటలకు అవసరమైన నీటిని పొదుపుగా వినియోగించి సూక్ష్మ సేద్య పద్ధతులను ప్రోత్సహించాలి.

– వ్యవసాయ శాఖ అధికారులు, రైతు భరోసా కేంద్రాలను సంప్రదించి సాంకేతిక సూచనలు పాటించాలని సూచించారు.

ఈ సందర్భంగా రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు ప్రణాళిక రూపొందించుకొని, శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తే పంట నష్టాలను తగ్గించి మంచి దిగుబడులు సాధించవచ్చని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ షఫీ నాయక్వెంకటరామరాజు ,గ్రామ ప్రజాప్రతినిధులు, డి ఆర్ డి ఏ సిబ్బంది, రైతులు మరియు యువ రైతులు పాల్గొన్నారు.

# వందసంవత్సరాలు పైబడి బ్రతికిన పాంగి బేసు మృతి గ్రామానికి తీరని లోటు



**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్ తేది జూలై 4**

అల్లూరి జిల్లా చింతపల్లి మండలం లోతుగడ్డ పంచాయతీ పిసిరిమామిడి గ్రామానికి చెందిన పాంగి రామన్న తండ్రి బేసు. 3/7/26 న మరణించడం జరిగింది. 100 సంవత్సరాలు దాటి నాలుగు తరాలు చూసిన రామన్న పాము కాటుకు, విరోచనాలు, కడుపు నొప్పి, గాయాలను నయం చేసేవారు.

ఇల్లు, పెళ్ళి లాంటి అన్నీ శుభముహూర్తలు చూస్తూ స్థానిక వైద్యులుగా మంచికీర్తి పేరున్నవ్యక్తి, రామన్న మరణం తో గ్రామస్థులు, బంధు మిత్రులు శ్రేయోభిలాసులు, దిగ్భ్రాంతి కి గురయ్యారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనుమరాలు లక్ష్మి, గౌరీ కొడుకులు అప్పారావు, భాస్కరావు, మరియు మనుమల్లు కళ్యాణ్, శేఖర్, బంధువులు గెమ్మెలి సన్యాసిరావు, గణేష్ లు కోరుతున్నారు.

# తిరుపతి జిల్లా కలెక్టర్ కు అభినందనలు తెలిపిన అప్పిశెట్టి ఉదయ్ శంకర్



**జనసముద్రం న్యూస్ తేది జూలై 4 )**
**ఉమ్మడి ప్రకాశం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్**

తిరుపతి జిల్లా కలెక్టర్‌గా రెండేళ్ల పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న మా యొక్క సోదరుడు వెంకటేశ్వర్లు అనువారికి ఈ సందర్భంగా మీకు హృదయపూర్వక అభినందనలు. మీ దూరదృష్టి, సమర్థవంతమైన పరిపాలన, ప్రజల పట్ల అంకితభావం జిల్లాకు విశేష అభివృద్ధిని తీసుకువచ్చాయి. ప్రజా సంక్షేమం, పారదర్శక పాలన, అభివృద్ధి కార్యక్రమాల అమలులో మీరు చూపిన నాయకత్వం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయంగా నిలిచింది.మీ సేవా తపన, నిబద్ధత, ప్రజల సమస్యల పరిష్కారంలో మీ చొరవ మరెన్నో విజయాలనుఅందించాలనిమనస్ఫూర్తిగాఆకాంక్షిస్తున్నాము అని గిద్దలూరు నియోజకవర్గ బిజెపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్ తెలిపారు.









Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram